


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 27 వెల : 4 గురువారం 09 జనవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# ఏపీ ప్రజల ప్రేమ అభిమానానికి కృతజ్ఞతలు

## : ప్రధాని నరేంద్ర మోదీ



**అమరావతి :**ఏపీ ప్రజల ప్రేమ, అభిమానానికి ప్రధాని నరేంద్ర మోదీ కృతజ్ఞ తలు తెలిపారు. విశాఖపట్నంలో ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో ఏయూ ఇంజినీరింగ్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. అంతకు ముందు సిరి పురం సెంటర్ నుంచి కాలేజీ వరకు ఏపీ సీఎం చంద్రబాబు, డెప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌కు, నక్కలపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కుకు, కృష్ణ పట్నం ఇండస్ట్రియల్ నోడ్‌కు శంకుస్థాపనలు చేశారు. అలాగే, గుంటూరు-బీబీనగర్ రైల్వేలైన్ డబ్లింగ్ పనులకు, గుత్తి-పెండేకల్లు రైల్వేలైన్ డబ్లింగ్ పనులకు శంకుస్థాపన చేసి.. చిలక లూరిపేటలో ఆరు లైన్ల బైపాస్‌ను జాతికి అంకితం చేశారు. అలాగే, ఏపీలోని 17 రోడ్డు ప్రాజెక్టులకు, తిరుపతి జిల్లాలో క్రిస్ సిటీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. క్రిస్ సిటీతో లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కన న్నాయి. తెలుగులో ప్రసంగం ప్రారంభించిన మోదీ..బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు.

# సింగరేణికి స్పెషల్ క్యాంపెన్ 4.పురస్కారం

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా బలరామ్ స్వీకరణ




**హైదరాబాద్ :** హైదరాబాద్ పరిస రాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఎక్కువ సంఖ్యలో ప్రదేశాలను పరిశుభ్రం చేసినందుకు సింగరేణి కాలరీస్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్పెషల్ క్యాంపెన్ 4. లో ఎక్కువ ప్రాంతాలను పరిశుభ్ర పరిచిన (మ్యాగ్జిమమ్ నెంబర్ ఆఫ్ సైట్స్ క్లీన్డ్ ) విభాగంలో అవార్డు వరించింది.ఢిల్లీలో బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చింతన్ శివిర్ లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ఈ అవార్డును స్వీకరించారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కోలిండియా, అనుబంధ సంస్థలు, నైవేలీ లిగ్నైట్ సంస్థల్లో గత ఏడాది అక్టోబరు 2వ తేదీ నుంచి అక్టోబరు 31వ తేదీ వరకు స్పెషల్ క్యాంపెన్ 4.0 పేరిట స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 157 చోట్ల పరిసరాలను పరిశుభ్రం చేయడాన్ని స్వీయ లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది. అయితే 216 ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం విశేషం. ఈ నేపథ్యంలో ఎక్కువ సంఖ్యలో లభించింది.

# మే 1 తర్వాతే కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు

## : టీజీపీఎస్సీ



**హైదరాబాద్ :** కొత్త ఏడాదిలో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు టీజీపీఎస్సీ బ్యాడ్ న్యూస్ వినిపించింది. ఇప్పట్లో కొత్త నోటిఫికేషన్లు లేవని టీజీపీఎస్సీ చెప్పకనే చెప్పింది. మే 1వ తేదీ నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. మార్చి 31వ తేదీలోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపింది. ప్రభుత్వం ఇచ్చిన ఖాళీలపై కసరత్తు చేసి మే 1 నుంచి నోటిఫికేషన్లు ఇస్తామని పేర్కొంది. నోటిఫికేషన్లు జారీ అయ్యాక 6 నుంచి 8 నెలల లోపు ఉద్యోగాల భర్తీ చేపడుతామని స్పష్టం చేసింది.ఇక గ్రూప్ -3కి సంబంధించి ప్రాథమిక కీ విడుదల చేసింది టీజీపీఎస్సీ. జనవరి 12వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపింది. ఇక గ్రూప్ -2 ప్రాథమిక కీ కూడా మరో రెండు రోజుల్లో విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పని చేస్తున్నట్లు టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు.

# కింగ్ ఫిషర్ బీర్ల నిలిపివేత..

## బిర్యానీ బీర్ల ప్రోత్సాహానికేనా..?

## : హరీశ్‌రావు



**హైదరాబాద్ :** తెలంగాణలో కింగ్ ఫిషర్, హీనెకెన్ బీర్లు అమ్మకాలు నిలిపి వేస్తున్నట్టు యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు.తెలంగాణకు కింగ్ ఫిషర్, హీనెకెన్ బీర్ల సరఫరా నిలిపివేస్తున్నట్లు యునైటెడ్ బ్రూవరీస్ తీసుకున్న నిర్ణయం అనేక ప్రశ్నలకు తావిస్తోందని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ బకాయిలు చెల్లించలేదని యూబీఎల్ పేర్కొంది. బీర్ల విక్రయాలు నిలిపివేస్తే ప్రీమియం బ్రాండ్లు కింగ్ ఫిషర్, హీనెకెన్‌కు అంతరాయం కలుగుతుంది. స్థానిక బ్రాండ్లు బూమ్ బూబ్ బీర్, బిర్యానీ బీర్ల ప్రోత్సాహానికి చేస్తున్న ప్రయత్నమా..? బిల్లుల చెల్లింపులో ప్రత్యేక ప్రాధాన్యతల వల్ల ఈ పరిస్థితి తలెత్తిందా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం సీనియారిటీ ఆధారంగా బిల్లులను క్లియర్ చేసేది అని హరీశ్‌రావు గుర్తు చేశారు.ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా ధరల విషయంలో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోక పోవడం వల్ల తెలంగాణలో కంపెనీ నిర్వహణ నష్టాలు పెరిగాయని.. అందువల్ల, తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కి సరఫరాలను వెంటనే నిలిపి వేయాలని యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ నిర్ణయించింది.

## మహిళల శరీరంపై కామెంట్ చేసినా

# లైంగిక వేధింపే అవుతుంది

## : కేరళ హైకోర్టు




**కొచ్చి:** మహిళల శరీరం నిర్మాణంపై ఎటువంటి వ్యాఖ్యలు చేసినా.. అది లైంగిక వేధింపు అవుతుందని కేరళ హైకోర్టు పేర్కొన్నది. జస్టిస్ ఏ బదరుద్దీన్ ఈ తీర్పును ఇచ్చారు. కేరళ విద్యుత్తు శాఖకు చెందిన ఓ మహిళా ఉద్యోగినిపై మరో ఉద్యోగి కామెంట్ చేశారు. దీంతో ఆమె లైంగిక వేధింపుల కేసు నమోదు చేసింది. ఆ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆ ఉద్యోగి కోర్టును ఆశ్రయించాడు. 2013 నుంచి ఆ ఉద్యోగి చాలా అసభ్యకరమైన భాషను వాడారని, 2017లో అభ్యంతరకరమైన మెసేజ్‌లు, వాయిస్ కాల్స్ చేసేవాడని ఆమె ఆరోపించింది. విద్యుత్తు శాఖకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండాపోయిందన్నారు.మహిళా ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఐపీసీలోని సెక్షన్ 354ఏ(లైంగిక వేధింపులు), 509(మహిళను కించపరచడం), సెక్షన్120(ఓ) కింద కేసు బుక్ చేశారు. కేరళ పోలీసు చట్టంలోని సెక్షన్ 120(ఓ) కింద కూడా ఆ ఉద్యోగి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కోర్టు పేర్కొన్నది. అయితే కేవలం శరీర శౌష్టవం బాగుందని కామెంట్ చేసినంత మాత్రానా.. తనపై లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారని, ఆకేసును కొట్టివేయాలని విద్యుత్తు శాఖ ఉద్యోగి కోర్టును ఆశ్రయించారు.కాల్స్, మెసేజ్‌లతో నిందిత వ్యక్తి లైంగిక వేధింపుల కామెంట్స్ చేసినట్లు మహిళా ఉద్యోగి ఆరోపించింది.

# అదో లొట్టపీస్ కేసు..

## వాడొక లొట్టపీస్ ముఖ్యమంత్రి..

## కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏసీబీ కేసుకు సంబంధించి.. అదో లొట్టపీస్ కేసు.. వాడొక లొట్టపీస్ ముఖ్యమంత్రి అని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ డైరీ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లా డారు .ఇవాళ వక్తలు మాట్లాడుతూ.. ఒక మాట అన్నారు.. ఇబ్బందేదో ఉందన్నారు. మనకు నిజంగా ఇబ్బంది ఏమీ ఉంది. కేసీఆర్ పార్టీ పెట్టిన రోజున ఉండే ఇబ్బందులతో పోల్చితే.. ఇది ఇబ్బందే కాదు.. అదో లొట్టపీస్ కేసు.. వాడొక లొట్టపీస్ ముఖ్యమంత్రి.. చేయగలిగేదేమీ లేదు.. ఇబ్బంది లేదు. కేసీఆర్ ఆనాడు కడుపు మాడ్చుకొని తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సపచ్చుడో.. తెలంగాణ జైత్రయాత్రనో.. కేసీఆర్ శవయాత్రనో అని కూర్చున్న ఇబ్బంది ఇబ్బంది.

## స్వయం సహాయక సంఘాలకు

# సోలార్ పవర్ ప్లాంట్ లు ఉప ముఖ్యమంత్రి భట్టి

**మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ..**

**స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి**

**త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం**

**స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు**

**జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్**



**హైదరాబాద్ :**రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటును ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించు కుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు భట్టి.

# కెటిఆర్ విచారణకు న్యాయవాదికి అనుమతి

## ఆడియో,వీడియో రికార్డింగ్ కు నో హైకోర్టు



**హైదరాబాద్ :** ఫార్ముల ఈ కార్ రేస్ కేసులో హైకోర్టు తీర్పుతో ఏసీబీ దూకుడు పెంచింది. ఈ నేపథ్యంలో హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు కేటీఆర్. ఫార్ములా ఈ రేస్ కేసులో ఏసీబీ విచారణకు లాయర్‌ను అనుమతించాలని కోరుతూ లంచ్ మోహన్ పిటిషన్ దాఖలు చేశారు దీనిని హైకోర్టు అనుమతించింది. ఈ పిటిషన్‌పై మధ్యాహ్నం విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి కీలక ఆదేశాలు ఇచ్చారు . . అదే సమయంలో లైబ్రరీ రూంలో కెటిఆర్ లాయర్ కూర్చునేందుకు హైకోర్టు అనుమతించింది. కేటీఆర్ ఓగదిలో, లాయర్ మరో గదిలో ఉండాలని హైకోర్టు సూచించింది.ఆడియో, వీడియో రికార్డింగ్ చేయరాదని కోరింది.ఇక కెటిఆర్ కు ఎసిబి విచారణలో ఏమైనా అభ్యంతరాలుంటే కోర్టుకు రావొచ్చన్న హైకోర్టు న్యాయమూర్తి తెలిపారు. అలాగే రేపు జరిగే విచారణకు కెటిఆర్ హాజరకావాలని కూడా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## ఏపీ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం..

# ఫస్టియర్‌లో నో ఎగ్జామ్స్



**అమరావతి :**ఏపీ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ ఫస్టియర్‌లో ఇక మీద పరీక్షలు ఉండవని ప్రకటించింది. వచ్చే ఏడాది నుంచి ఏపీలో ఇంటర్ ఫస్టియర్ పరీక్షలనుతొలగించనున్నట్లు బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా వెల్లడించారు.

బోర్డు కేవలం సెకండియర్ పరీక్షలను మాత్రమే నిర్వహిస్తుందని తెలిపారు. ఈ అంశంపై విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామన్నారు. 2025-26 ఇంటర్ ఫస్టియర్‌లో ఎన్‌సీఈఆర్టీ పాఠ్య పుస్తకాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. దీంతో నీట్, జేఈఈ వంటి జాతీయస్థాయి పోటీ పరీక్షలకు సులభమవుతుందని అభిప్రాయపడ్డారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టిన లారీ.. ఒకరు మృతి



**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హుజురాబాద్ మండలం మాందాడిపల్లిలో వరంగల్ కరీంనగర్ జాతీయ రహదారిపై అదుపుతప్పి లారీ చెట్టును ఢీ కొట్టింది. ప్రమాంలో లారీ క్యాబిన్‌లో ఇరుక్కుని క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చి డ్రైవర్‌ను స్థానికులు, ఫైర్ సిబ్బంది బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహిళల శరీరంపై కామెంట్ చేసినా.. లైంగిక వేధింపే అవుతుంది: కేరళ హైకోర్టు




**కొచ్చి:** మహిళల శరీరం నిర్మాణంపై ఎటువంటి వ్యాఖ్యలు చేసినా.. అది లైంగిక వేధింపు అవుతుందని కేరళ హైకోర్టు పేర్కొన్నది. జస్టిస్ ఏ బదరుద్దీన్ ఈ తీర్పును ఇచ్చారు. కేరళ విద్యుత్తు శాఖకు చెందిన ఓ మహిళా ఉద్యోగినిపై మరో ఉద్యోగి కామెంట్ చేశారు. దీంతో ఆమె లైంగిక వేధింపుల కేసు నమోదు చేసింది. ఆ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆ ఉద్యోగి కోర్టును ఆశ్రయించాడు. 2013 నుంచి ఆ ఉద్యోగి చాలా అసభ్యకరమైన భాషను వాడారని, 2017లో అభ్యంతరకరమైన మెసేజ్‌లు, వాయిస్ కాల్స్ చేసేవాడని ఆమె ఆరోపించింది. విద్యుత్తు శాఖకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండాపోయిందన్నారు.మహిళా ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఐపీసీలోని సెక్షన్ 354ఏ(లైంగిక వేధింపులు), 509(మహిళను కించపరచడం), సెక్షన్120(ఓ) కింద కేసు బుక్ చేశారు. కేరళ పోలీసు చట్టంలోని సెక్షన్ 120(ఓ) కింద కూడా ఆ ఉద్యోగి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కోర్టు పేర్కొన్నది. అయితే కేవలం శరీర శౌష్టవం బాగుందని కామెంట్ చేసినంత మాత్రానా.. తనపై లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారని,
ఆకేసును కొట్టివేయాలని విద్యుత్తు శాఖ ఉద్యోగి కోర్టును ఆశ్రయించారు.కాల్స్, మెసేజ్‌లతో నిందిత వ్యక్తి లైంగిక వేధింపుల కామెంట్స్ చేసినట్లు మహిళా ఉద్యోగి ఆరోపించింది. అయితే ఐపీసీలోని సెక్షన్ 354ఏ, 509తో పాటు సెక్షన్ 120 కేరళ పోలీసు చట్టం ప్రకారం నిందితుడిపై తగిన ఆధారాలు ఉన్నట్లు హైకోర్టు తెలిపింది.

## ఏపీ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం.. ఫస్టియర్‌లో నో ఎగ్జామ్స్



**అమరావతి :**ఏపీ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ ఫస్టియర్‌లో ఇక మీద పరీక్షలు ఉండవని ప్రకటించింది. వచ్చే ఏ డాది నుంచి ఏపీలో ఇంటర్ ఫస్టియర్ పరీ క్షలను తొలగించనున్నట్లు బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా వెల్లడించారు. బోర్డు కేవలం సెకండియర్ పరీక్షలను మా( తమే నిర్వహిస్తుందని తెలిపారు. ఈ అం శంపై విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామన్నారు. 2025-26 ఇంటర్ ఫస్టియర్‌లో ఎన్‌సీఈఆర్టీ పాఠ్య పుస్తకాలను ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు. దీంతో నీట్, జేఈఈ వంటి జాతీయస్థాయి పోటీ పరీక్షలకు సులభమవుతుందని అభి( పాయపడ్డారు. విద్యార్థులపై ఒత్తిడి తొలగించేందుకు వెల్లడించారు.

## తాగునీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డెక్కి మహిళల నిరసన



**నాగర్‌కర్నూల్ :** కాంగ్రెస్ పాలనలో తాగునీటి కోసం ప్రజలు తంటాలుడుతున్నారు. ప్రజా సంక్షేమాన్ని మరిచి పార్టీ ఫిరాయింపులు, ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టడంలో ప్రభుత్వం బిజీగా దీంతో పాలనా పడకేయడంతో జనం ఇబ్బంది పడుతున్నారు. గుక్కెడు నీళ్ల కోసం మైళ్ల దూరం ప్రయాణించాల్సిన దుస్థితి నెకొంది. తాజాగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో నాగర్‌కర్నూల్‌జిల్లా కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామంలోని ఏడో వార్డులో ప్రజలు అవస్థలు పడుతున్నారు.నెల రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో చాలా దూరం నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీళ్ల సమస్య తీర్చాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## ఢిల్లీ మెట్రోలో సీటు కోసం గొడవ.. జుట్లు పట్టుకుని తలపడ్డ మహిళలు..



**న్యూఢిల్లీ:**కొన్ని అసభ్యకర ఘటనలతో ఇటీవలే ఢిల్లీ మెట్రో తరచూ వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. అసభ్యకర చేష్టలు, ముద్దుసీన్లు, డ్యాన్స్ రీల్స్, ప్రయాణికుల మధ్య ఘర్షణలు వంటి వీడియోలు చర్చకు దారితీశాయి. తాజాగా మెట్రో రైలులో సీటు కోసం ఇద్దరు మహిళలు కొట్టుకుంటున్న వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.వీడియోలో.. లేడీస్ కోచ్‌లో ఇద్దరు మహిళలు సీటు కోసం వాదించుకుంటున్నట్లు కనిపించింది. తొలుత చిన్నగా మొదలైన వీరిద్దరి మధ్య వాగ్వాదం.. చివరికి కొట్టుకునే వరకూ వెళ్లింది. ఇద్దరూ ఒకరినొకరు దూషించుకుంటూ కొట్టుకున్నారు. చివరికి సీట్లో కూర్చున్న మహిళ లేచి మరో లేడీని జుట్టు పట్టుకుని లాగుతుంది. దీంతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా షాక్ అవుతుతారు. ఇంతలో ఓ మహిళ వారిద్దరి మధ్య గొడవను అడ్డుకుంటుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఇది చూసిన నెటిజన్లు రకరకాలుగా కామెంట్లు పెడుతున్నారు.

# భోజనం చేశాక రోజూ వాము తినండి.. ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు..!

**హైదరాబాద్ :**మనం రోజూ వంట చేసేందుకు అనేక రకాల దినుసులను ఉపయోగిస్తుంటాం. అనేక రకాల మసాలా దినుసులు మన ఆహారాల్లో రోజూ భాగం అవుతున్నాయి. వాటిల్లో వాము కూడా ఒకటి. ఇది ఘాటు వాసన, రుచిని కలిగి ఉంటుంది. దీన్ని వంటల్లో వేస్తుంటాం. ముఖ్యంగా పిండి వంటల్లో వామును ఎక్కువగా వాడుతుంటారు. అయితే భోజనం చేసిన అనంతరం రోజూ రెండు సార్లు చిటికెడు వామును తీసుకుని నమిలి మింగుతుండాలి. వామును తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. వాము పలు అనారోగ్య సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. భోజనం చేసిన అనంతరం వామును తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చుని వైద్య నిపుణులు అంటున్నారు. వామును తినడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.అదిక బరువు తగ్గుతారు..భోజనం చేసిన అనంతరం వామును తింటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. ముఖ్యంగా రాత్రి పూట నిద్రించేటప్పుడు కూడా శరీరం క్యాలరీలను ఖర్చు చేస్తూనే ఉంటుంది. దీంతో అధిక బరువును చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. రోజూ వామును



తింటే బరువు సులభంగా తగ్గుతారు. అదేవిధంగా వామును తినడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌ల ఉత్పత్తికి వాము ఎంతగానో సహాయ పడుతుంది. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అవుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం, అజీర్తి వంటి సమస్యలను వాము తగ్గిస్తుంది. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.జీర్ణ సమస్యలకు..వామును తింటే సుఖ విరేచనం అవుతుంది. మలబద్ధకం సమస్య నుంచి బయట పడవచ్చు. పొట్టలో గ్యాస్ ఏర్పడడాన్ని వాము నివారిస్తుంది. గ్యాస్ ట్రబుల్ ఉన్నవారికి వాము ఎంతో మేలు చేస్తుంది. అలాగే కడుపులో మంట నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఆమ్లాలు అతిగా ఉత్పత్తి కాకుండా చూస్తుంది. దీంతో అసిడిటీ నుంచి బయట పడవచ్చు. అలాగే అసిడిటీ కారణంగా వచ్చే గుండెల్లో మంట సమస్య కూడా తగ్గుతుంది. వామును తింటే ఆకలి నియంత్రణలో ఉంటుంది. అతిగా ఆహారం సేవించకుండా జాగ్రత్త పడవచ్చు. దీంతో క్యాలరీలు తగ్గుతాయి. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో దోహదం చేస్తుంది. కనుక తరచూ వామును తింటుండాలి.ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ..కడుపు నొప్పి నుంచి కూడా వాము తక్షణ ఉపశమనం అందిస్తుంది. పొట్టలో ఏ కారణం చేత అయినా నొప్పి వస్తే వెంటనే వామును తినాలి. దీంతో తక్షణమే ఉపశమనం పొందవచ్చు. సాధారణంగా చాలా మందికి అజీర్తి లేదా మలబద్దకం వల్ల పొట్టలో నొప్పిగా అనిపిస్తుంది. అలాంటి వారు వామును తింటే అన్ని సమస్యలకు ఒకేసారి చెక్ పెట్టవచ్చు. వామును తినడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. దీంతో రోగాలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. వాములో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థలో ఉండే క్రిములను నాశనం చేస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ఇలా వామును పొందవచ్చు.

# చంద్రబాబు, పవన్ ఎలాంటి వారంటే.. బీజేపీ ఎంపీ కృష్ణయ్య కీలక వ్యాఖ్యలు



**అమరావతి :**ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యక్తిత్వంపై బీజేపీ ఎంపీ, బీసీ ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్య కీలక వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యక్తిత్వంపై బీజేపీ ఎంపీ, బీసీ ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. ఇద్దరు నేతల వల్ల ఏపీ సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తోందన్నారు. చంద్రబాబు మంచి పరిపాలన దక్షుడని, పవన్ మంచి హృదయం ఉన్న నాయకుడని కృష్ణయ్య ప్రశంసించారు.ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా విశాఖ వచ్చిన కృష్ణయ్య కూటమి ప్రభుత్వం పనితీరు బాగుందని కితాబిచ్చారు. చంద్రబాబు విజనరీతో సంపద సృష్టించి పేదరికార్ని రూపుమాపాలని తపించే నాయకుడు చంద్రబాబు అంటూ కొనియాడారు. మేధావులు, విద్యావేత్తల్లో చంద్రబాబుపై మంచి అభిప్రాయం ఉందన్నారు. అదేవిధంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పైనా కృష్ణయ్య ప్రశంసల వర్షం కురిపించారు. మంచి హృదయం ఉన్న నాయకుడిగా పవన్ను కీర్తించిన కృష్ణయ్య పేదలను చూస్తే పవన్ కరిగిపోతారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా విశాఖ వస్తున్న ప్రధాని మోదీ రాష్ట్రానికి కీలక ప్రాజెక్టులు ప్రకటిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై ప్రధాని దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు.ఈ రోజు విశాఖలో పర్యటిస్తున్న ప్రధాని మోదీ దాదాపు రూ.2 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నారు. రూ.1.85 లక్షల కోట్లతో అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకలో ఏర్పాటుచేసే గ్రీన్ హైడ్రోజన్ హబ్ కు శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా విశాఖ రైల్వే జోన్, రైల్వే లైన్లు, రహదారుల పనులకు శంకుస్థాపన చేస్తారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్ వల్ల సుమారు 57 వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి లక్షా 50 వేల మందిని తరలించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ప్రధాని పర్యటన దృష్ట్యా ఉత్తరాంధ్ర జిల్లాల్లో బుధవారం స్కూళ్లకు సెలవు ప్రకటించారు. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# మద్యం కేసు సీఐడీ అదుపులో వాసుదేవరెడ్డి?

**అమరావతి :**మూడు రోజుల క్రితం సీఐడీ డీఐజీ ఘట్టమనేని శ్రీనివాస్ ఆధ్వర్యంలోని ప్రత్యేక పోలీసు బృందం వాసుదేవరెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు చెబుతున్నారు.ఏపీలోని లిక్కర్ స్కాంలో బెవరేజస్ కార్పొరేషన్ మాజీ ఎండీ డి.వాసుదేవరెడ్డిని సీఐడీ అదుపులోకి తీసుకున్నట్ల సమాచారం. మూడు రోజుల క్రితం సీఐడీ డీఐజీ ఘట్టమనేని శ్రీనివాస్ ఆధ్వర్యంలోని ప్రత్యేక పోలీసు బృందం వాసుదేవరెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు చెబుతున్నారు. హైదరాబాద్లోని రహస్య ప్రదేశంలో వాసుదేవరెడ్డిని విచారణ పేరుతో వేధిస్తున్నారని, ఆయన భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు.వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లపాటు బెవరేజెస్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్గా వాసుదేవరెడ్డి పనిచేశారు. ఎన్నికల సమయంలో వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారే ఫిర్యాదులతో ఎన్నికల సంఘం ఆయనను విధుల నుంచి తప్పించింది. ఆ తర్వాత కొత్త ప్రభుత్వం కొలువుదీరగానే వాసుదేవరెడ్డి తన పోస్టుకు రాజీనామా చేశారు. విజయవాడలోని తన కార్యాలయం నుంచి కొన్ని ఫైళ్లు తరలిస్తున్నట్లు ఓ ప్రైవేటు వ్యక్తి ఫిర్యాదుతో ఆయనను అదుపులోకి తీసుకుని, హైదరాబాద్ నానక్ రామగూడలోని ఆయన ఇళ్లు, కార్యాలయంలో సోదాలు నిర్వహించి కీలక ఫైళ్లు స్వాధీనం చేసుకున్నారు.ఆ తర్వాత రాష్ట్రం మద్యం స్కాంపై విచారణకు ప్రభుత్వం ఆదేశించడంతో వాసుదేవరెడ్డి అండర్ గ్రౌండ్లోకి వెళ్లారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో ఆగష్టులో వాసుదేవరెడ్డిని అరెస్టు చేసినట్లు వార్తలు వచ్చాయి. కానీ, అప్పట్లో సీఐడీ ఈ ప్రచారాన్ని తోసిపుచ్చింది. కానీ,
మూడు రోజుల క్రితం వాసుదేవరెడ్డిని అరెస్టు చేశారని, రహస్య ప్రదేశంలో విచారిస్తున్నారని ఆరోపణలు వస్తున్నా సీఐడీ పోలీసులు స్పందించడం లేదు. వైసీపీ ప్రభుత్వంలో పెద్దల పేర్లు చెప్పించాలని వాసుదేవరెడ్డిపై సీఐడీ ఒత్తిడి చేస్తోందని, ఆయన భద్రతపై తమకు అనుమానాలు



ఉన్నాయని వాసుదేవరెడ్డి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఏపీలో 2019-24 మధ్య ప్రభుత్వమే మద్యం క్రయ, విక్రయాలు జరిపింది. ఇందులో సుమారు 99 వేల కోట్ల రూపాయల మేర నగదు లావాదేవీలు జరిగాయన, సుమారు 60 వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ప్రభుత్వం ఆరోపిస్తోంది. రకరకాల బ్రాండ్లను తీసుకువచ్చి, కమీషన్ ఇచ్చిన కంపెనీల మద్యాన్నే అమ్మించారని వాసుదేవరెడ్డిపై అభియోగాలు ఉన్నాయి.

# ఎదురుదాడి రాజకీయాలు

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్‌ఎస్‌కు ఇప్పుడు ఎదురుదాడి రాజకీయాలు తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో కూడా జగన్ ఇదే తరహాలో విమర్శలకు దిగుతున్నారు. అధికారం కోల్పోయిన జగన్, కెసిఆర్ ఇద్దరు కూడా ఇప్పుడు తమ అవినీతి బయటపడకుండా, కేసులు ముందుకు రాకుండా తంటాలు పడుతున్నారు. అయితే ఇవేవీ ఆగే సూచనలు కనిపించడం లేదు. ఈ లోపు ఈ ఫార్ములా కార్ రేస్ కేటిఆర్‌కు ఉచ్చు బిగిస్తోంది. పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో తెలంగాణను అప్పులకుప్పగా చేసి పోయారు. అప్పులకు వడ్డీలు కట్టుకునే దుస్థితి ఇప్పుడు కాంగంరెస్‌కు చుట్టుకుంది. రైతుబంధు పేరుతో వేలకోట్లు దోచిపెట్టారు. ధరణి పేరుతో భూములన్నీ మాయం చేశారు. కాళేశ్వరంతో ప్రజాధనం వృధా చేశారు. ఇవన్నీ కూడా కళ్ల ముందు కనిపిస్తున్నాయి. కానీ ఇప్పుడు వాటిని వదిలి ఎదురుదాడి చేయడం, విమర్శలు చేయడం అలవాటుగా చేసుకున్నారు. బిసిల గురించి కవిత తదితరులంతా గగ్గోలు పెడుతున్న తీరు ప్రజల్లో అసహ్యం కలిగిస్తోంది. పదేళ్ల పాలనలో సర్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించిన బిఆర్‌ఎస్ కుటుంబం ఇప్పుడు నీతి వాక్యాలు వల్లిస్తోంది. హాస్టళ్ల గురించి మాట్లాడు తున్నారు. హాస్టళ్లు బాగు చేసివుంటే ఇప్పుడే ఎందుకు సమస్యలు వచ్చి పడ్డాయో బిఆర్‌ఎస్ నేతలు చెప్పాలి. ప్రాజెక్టులను పూర్తి చేస్తే నీటి సమస్యలు ఎందుకు వస్తున్నాయో కెసిఆర్ కుటుంబం చెప్పాలి. ఇప్పటికే పార్టీలో ఉన్న అనేకమంది నేతలు ఇక లాభం లేదని పక్కచూపులు చూస్తున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో ప్రభుత్వానికి కూడా పెద్దగా కార్యక్రమాలు చేపట్టే వీలు లేకుండా పోయింది. అసెంబ్లీలో కెటిఆర్, హరీష్ రావులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి పరువు పోగొట్టుకుంటున్నారు. గతంలో విపక్ష కాంగ్రెస్‌కు అసలు మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నది మరచి పోయారు. ఇకపోతే ఇప్పుడు బిఆర్‌ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగ కాంగ్రెస్ బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్‌ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు కొందరు జారుకున్నారు. కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్చిస్తున్నారు. ఈ కార్ రేసింగ్‌లో ఇడి విచారణను కెటిఆర్ ఎదుర్కోవాల్సి ఉంది. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్‌ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడుతున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్‌ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్‌ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్‌ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్‌ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది.


# ఆయన అనుమతితోనే డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేశాం.. ఈడీ విచారణలో కీలక వివరాల వెల్లడి

**హైదరాబాద్ :**ఈ కేసులో ఇప్పటికే ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిలను చేర్చగా.. రోజురోజుకూ దర్యాప్తును ముమ్మరం చేస్తున్నాయి.ఫార్ములా ఈ కారు రేసు కేసులో ఏసీబీ, ఈడీ దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటికే ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిలను చేర్చగా.. రోజురోజుకూ దర్యాప్తును ముమ్మరం చేస్తున్నాయి. తాజాగా.. ఈడీ ఎదుట బీఎల్ఎన్ రెడ్డి హాజరయ్యారు.మాజీమంత్రి కేటీఆర్‌ను విచారించే ముందే వీరిని విచారించడం వల్ల వివరాలు బయటపడుతాయనే ఉద్దేశంతో ముందుగా హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని ఈడీ ఎంక్వయిరీకి పిలిచింది. వీరి విచారణ ద్వారా కీలక అంశాలను బయటకు తీయొచ్చని అధికారులు భావించారు. దాంతో విచారణకు హాజరైన బీఎల్ఎన్ రెడ్డిపై ఈడీ ప్రశ్నల వర్షం కురిపించి ంది.అనుమతులు లేకుండా రూ.55 కోట్ల రూపాయలు ఎఫ్ఈఓకి ఎలా బదిలీ చేశారని ఈడీ బీఎల్ఎన్ రెడ్డిని ప్రశ్నించింది. దీనికి ఆయన బదులిస్తూ.. అరవింద్



కుమార్ ఆదేశాలతో ఎఫ్ఈఓకి డబ్బులు బదిలీ చేశామని తెలిపారు. తమకున్న పరిధిలోని డబ్బులు బదిలీ చేశామని వెల్లడించారు. తమ పైస్థాయి అధికారి పర్మిషన్ తీసుకొని డబ్బులు బదిలీ చేసినట్లు తెలిపారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు చెప్పారు. రూ.46 కోట్లను విదేశీ మారక ద్రవ్య రూపంలో చెల్లించినట్లు ఒప్పుకున్నారు.అలాగే.. రెండో దశ రేసింగుకు ఆటంకం లేకుండా ఉండేందుకే ఇలా డబ్బులు చెల్లించాల్సి వచ్చిందని బీఎల్ఎన్ రెడ్డి తెలిపారు. రెండో దఫాకు అడ్వాన్స్ పేమెంట్ చెల్లించకపోతే రద్దయ్యే అవకాశం ఉందని, రేసింగ్ సక్రమంగా నిర్వహించేందుకే అదే ఉద్దేశంతో డబ్బులు చెల్లించినట్లు చెప్పారు. ఏఎస్ నెక్ట్స్ మొదటి దఫా రేసింగ్ నిర్వహించిందని, ఆ తరువాత భాగస్వామ్యం నుంచి తప్పుకుందన్నారు. కంపెనీ తప్పుకోవడంతో హెచ్ఎండీఏ డబ్బులు చెల్లించిందని తెలిపారు.మరోవైపు.. ఈడీ, ఏసీబీ విచారణలు కొనసాగుతుండగా బీఆర్ఎస్ కేడర్‌లో టెన్షన్ వాతావరణం కనిపిస్తోంది. ఇప్పటికే హైకోర్టు తీర్పు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు వ్యతిరేకంగా వచ్చింది. ఇప్పుడు మరోసారి కేటీఆర్‌కు ఈడీ, ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఈసారి ఆయన తప్పకుండా హాజరు కావాల్సి ఉంది. ఈ క్రమంలో తమ నాయకుడు అరెస్టు తప్పదా అన్న ఉత్కంఠ వారిలో కనిపిస్తోంది. ఇదిలా ఉండగా.. ఇప్పటికే ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, బీఆర్ఎస్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు.

# ఉక్కు లాంటి చాన్స్ వైసీపీ మిస్ ?



**అమరావతి :**ఏపీలో నిన్నటిదాకా రాజ్యమేలిన పార్టీ వైసీపీ. ఆ పార్టీ అధికారంలో ఉండగానే విశాఖ ఉక్కుని ప్రైవేట్ పరం చేయబోతున్నట్లుగా కేంద్రం సంకేతాలు ఇచ్చిందిఏపీలో నిన్నటిదాకా రాజ్యమేలిన పార్టీ వైసీపీ. ఆ పార్టీ అధికారంలో ఉండగానే విశాఖ ఉక్కుని ప్రైవేట్ పరం చేయబోతున్నట్లుగా కేంద్రం సంకేతాలు ఇచ్చింది. ఆనాటి నుంచి విశాఖ ఉక్కుకు క్షీణ దశ తప్ప కొత్త కాంతులు అయితే లేవు. అధికారంలో ఉన్నపుడు వైసీపీ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించింది. అయితే అఖిలపక్షంతో కేంద్రాన్ని కలుద్దామని ఆనాడు విపక్షాలు చెప్పినా వైసీపీ పట్టించుకోలేదు. మొత్తానికి వైసీపీ హయాంలో విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం చేయబోమన్న ఒక్క మాటను కేంద్రం చేత చెప్పించ లేకపోయింది.విశాఖతో పాటు ఉత్తరాంధ్రాలో వైసీపీకి కేవలం రెండు సీట్లు మాత్రమే రావడం వెనక ఉక్కు కార్మికుల ఆగ్రహం కూడా ఉందని విశ్లేషణలు ఉన్నాయి. గతంలో ఓటమికి గల కారణాలను పరిశీలించుకుని గట్టిగా నిలబడేందుకు పోరాడాల్సిన అవసరం అయితే ఏ పార్టీకి అయినా ఉంటుంది.వైసీపీ ఇపుడు ప్రతిపక్షంలో ఉంది. ఎలాంటి శషబిషలకూ తావు లేకుండా ప్రజా సమస్యల మీద గొంతెత్తి పోరాడవచ్చు. ఆనాడు టీడీపీ జనసేన ఇదే చేశాయి. మరి వైసీపీ అయితే విశాఖ ఉక్కు మీద గట్టిగా ఎందుకు మాట్లాడటం లేదూ అన్న చర్చ సాగుతోంది.బలం తక్కువగా ఉన్నా కాంగ్రెస్ తన గొంతు వినిపిస్తోంది. విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ ఉక్కు మీద కీలక ప్రకటన చేయాల్సిందే అని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇక స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగ కార్మిక సంఘాలు చేస్తున్న పోరాటంలో మొదటి నుంచి చురుకుగా పాల్గొంటున్న వామ పక్షాలు అయితే మోడీ విశాఖ వస్తున్న వేళ తమ గొంతుని మరింతగా పెంచాయి.మోడీ స్టీల్ ప్లాంట్ మీద స్పష్టమైన ప్రకటన చేసి తీరాల్సిందే అని డిమాండ్ చేస్తున్నాయి. విశాఖలో వామపక్షాలు నిరసనలు నిరవధిక దీక్షలు ఆందోళనలూ చేపడుతున్నాయి. మరి వైసీపీ నుంచి ఎందుకు ఈ తరహా ఆందోళనలు కనిపించడం లేదు అన్న చర్చ సాగుతోంది. వైసీపీ కూడా విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం చేయవద్దు అని కోరుతోంది.మరి నేరుగా ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ వస్తున్న వేళ వైసీపీ తన డిమాండ్ ని ఆయన ముందు పెట్టాలి కదా అని అంటున్నారు. ఉక్కు లాంటి ఈ సమస్యను కీలక పార్టీ అయిన వైసీపీ టేకప్ చేసి ఉంటే పొలిటికల్ గా కూడా మైలేజ్ వేరే లెవెల్ లో వస్తుంది కదా అని అంటున్నారు.తెలుగుదేశం జనసేన బీజేపీలు కూటమి కట్టాయి. మూడు పార్టీలూ అధికారంలో ఉన్నాయి. వారికి వ్యతిరేకంగా ఒక విపక్షంగా గళం విప్పితే జనాలకు కూడా ఎవరేమిటి అన్నది అర్ధం అవుతుంది కదా అని అంటున్నారు. వామపక్షాలు కాంగ్రెస్ తో పాటు వైసీపీ కూడా గొంతు కలిపి మోడీని డిమాండ్ చేసినట్లు అయితే ఉక్కు ఉద్యమానికి మరింతగా రాజకీయ బలం వచ్చేదని అంటున్నారు.అయితే వైసీపీ నేతలు మాత్రం వీధుల్లోకి వచ్చి ప్రత్యక్ష పోరాటానికి ఎందుకో ఆసక్తిని చూపించడం లేదని అంటున్నారు అక్కడ ఉన్నది నరేంద్ర మోడీ అని ఆయనకు ఎదురు నిలిచి పోరాడడం ఎందుకు అని ఆగుతున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది.ప్రజల డిమాండ్ ని ప్రజల మనసెరిగి సరైన సమయంలో అంది పుచ్చుకుని చేసే కార్యక్రమాలతోనే ప్రతిపక్షాలకు పేరు వస్తుంది. ఆ విధంగా చూస్తే ఉక్కు లాంటి చాన్స్ వైసీపీకి వచ్చిందని అంటున్నారు. దానికి ఆ పార్టీ సద్వినియోగం చేసుకోవాల్సింది అని అంటున్నారు. కేవలం మీడియా ముఖంగా స్టేట్మెంట్స్ ఇచ్చేకంటే ప్లే కార్డులతో మోడీ రోడ్ షో ఎదురుగా లేక ఆయన సభా ప్రంగణం వద్ద వైసీపీ తన ఆందోళన తెలియచేస్తే విశాఖ ఉక్కు కర్మాగారానికి సంబంధించి న్యాయం జరుగుతుంది. కానీ వైసీపీ అయితే ఎందుకో ఈ నిరసన విషయంలో సైలెంట్ అయింది అని అంటున్నారు.

# ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎగ్జామ్ రద్దు?

**అమరావతి :** ఇంటర్మీడియట్ పరీక్ష విధానంలో సమూల మార్పులు తెచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇంటర్మీడియట్ పరీక్ష విధానంలో సమూల మార్పులు తెచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇంటర్ సిలబస్ తోపాటు పరీక్ష విధానంలో సంస్కరణలు ప్రవేశపెట్టాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిర్ణయించారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి సలహాలు సూచనలు కోరుతూ ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది. ప్రభుత్వం చేపట్టబోయే సంస్కరణలు తెలియజేస్తూ సలహాలు స్వీకరించేందుకు నిర్ణయించింది. ఈ నెల 26 వరకు విద్యార్థులు, విద్యావేత్తల నుంచి సలహాలు స్వీకరిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుత ఇంటర్ విద్యావిధానంలో చాలా కాలం నుంచి మార్పులు చేయలేదు. పాత పాఠ్యాంశాలనే బోధిస్తుండటం వల్ల రాష్ట్ర విద్యార్థులు పలు పోటీ పరీక్షల్లో తగినంత ప్రతిభ చూపలేకపోతున్నట్లు ప్రభుత్వం భావిస్తోంది. దీంతో నూతన సిలబస్ ప్రవేశపెట్టాలని నిర్ణయించింద. ఆధారిత సిలబస్ అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విద్యార్థులను జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయాలని భావిస్తోంది. కొత్త పాఠ్యపుస్తకాల తయారీకి ఇప్పటికే సంబంధిత అధ్యాపకులతో కమిటీలను



ఏర్పాటు చేసింది. అక్టోబర్ 1న నియమించిన ఈ కమిటీల్లో యూనివర్సిటీల ప్రొఫెసర్లు, డిగ్రీ, జూనియర్ కాలేజీ లెక్చరర్లు ఉన్నారు. సుమారు 14 సబ్జెక్టులపై నియమించిన ఈ కమిటీ సిలబస్లో చేయాల్సిన మార్పులపై సూచనలు, సలహాలిస్తాయి.ఇక 2025-26 విద్యా సంవత్సరం నుంచి కొత్త పాఠ్యపుస్తకాలు ప్రవేశపెట్టనున్నారు. అదేవిధంగా పరీక్ష విధానంలోనూ మారు ్పలు తేవాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఆర్ట్స్ గ్రూపుల విద్యా ర్థులకు 100 మార్కులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇకపై వీరికి 80 మార్కులకే పరీక్షనిర్వహిస్తారు. 20 మార్కులను ఇంటర్నల్ అసెస్మెంట్ ద్వారా కేటాయిస్తారు. అంటే విద్యార్థులు పరిశోధన, ప్రాజెక్టు వర్కులు చేయాల్సివుంటుంది. అదేవిధంగా ఎంపీసీ గ్రూపునకు 380 మార్కులకు థియరీ పరీక్షలు ఉంటాయి. ప్రాక్టికల్స్, ప్రాజెక్టు వర్కులకు 120 మార్కులు కేటాయిస్తారు. బైపీసీ గ్రూపులో 370 మార్కులకు పరీక్ష నిర్వహించి, 130 మార్కులను ప్రాక్టకల్స్ కు కేటాయిస్తారు. అదేవిధంగా కీలకమైన ప్రతిపాదన మరొకటి కూడా చేశారు. తొలి సంవత్సర పరీక్షను రద్దు చేసి రెండేళ్లకు కలిపి ఒకేసారి పబ్లిక్ పరీక్ష నిర్వహించనున్నారు.అదేవిధంగా %వీదీఖాజ% కోర్సును కొత్తగా ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం ప్రతిపాదిస్తుంది. ఈ కోర్సు చదివిన వారు అటు ఇంజనీరింగ్, ఇటు వైద్య కోర్సుల్లో ప్రవేశానికి అర్హత సాధించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల్లో ఈ కోర్సు అందుబాటులో ఉంది. మరోవైపు కోర్సులతోపాటు 26 కొత్త కాంబినేషన్లతో కోర్సులు ప్రవేశపెట్టనున్నారు. కాగా, లాంగ్వేజస్ విషయంలో విద్యార్థులు ఆప్షన్ తీసుకోవచ్చు. దీనికోసం ఆరు ఆప్షన్స్ ప్రవేశపె ట్టనున్నారు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న సంస్కరణలు కనిపిస్తోంది.

# ఇక తగ్గేదేలే... హైడ్రా దూకుడుకు మరిన్ని అస్త్రాలు



**హైదరాబాద్ :**హైడ్రా కోసమే ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని తీసుకుంది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు ప్రత్యేకంగా హైడ్రాను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ హైడ్రాకు మరిన్ని అస్త్రాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. హైడ్రా కోసమే ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ నగర పరిధిలోని అనేక చోట్ల ఉన్న అక్రమ కట్టడాలను హైడ్రా ఇప్పటికే కూల్చివేసింది. వీటిలో ప్రముఖులకు సంబంధించిన అనేక నిర్మాణాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే ఈ వ్యవహారాలపై అనేక వివాదాలు చెలరేగుతున్నాయి. ప్రముఖ హీరో అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ తోపాటు ప్రముఖ రాజకీయ నాయకుల నివాసాలు, అపార్ట్మెంట్లు, గెస్ట్ హౌస్లను కూడా హైడ్రా తొలగించింది. ముందుగా నోటీసులు ఇచ్చి వారిని ఈ అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరుతుండగా, అందుకు ముందుకు రాకపోతే వాటిని బలవంతంగా తొలగిస్తున్నారు.రానున్న రోజుల్లో హైదరాబాద్ మరిన్ని అక్రమ నిర్మాణాలను తొలగించే అవకాశం ఉన్న నేపథ్యంలో తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైడ్రా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేకంగా ఒక పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కార్యాలయాన్ని ఇప్పటికే సికింద్రాబాద్‌లోని బుద్ధ భవన్‌లో ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములు, సరస్సులు, డ్రైనేజీ లైన్లు, పార్కులు, మైదానాలను రక్షించడం హైడ్రా బాధ్యత కింద ప్రభుత్వం అప్పగించింది.హైడ్రా అధికార పరిధి హైదరాబాద్, ఓఆర్ఆర్‌తోపాటు మధ్యలో మూడు కమిషనరేట్లను కలిగి ఉన్న ప్రాంతం అంతటా విస్తరించి ఉంది. ఈ క్రమంలోనే భూ వివాదాలకు సంబంధించి కేసులు నమోదు, విచారణను క్రమబద్ధీకరించేందుకు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు. హైడ్రా భూ కబ్జాదారులు, అక్రమార్కుల ఆస్తులను పాడు చేయడం, ఆస్తుల రక్షణకు సంబంధించి ఇతర అంశాలపై ఇక్కడ కేసులు నమోదు చేయనున్నారు. ఇప్పటివరకు ఈ కేసులన్నీ సాధారణ పోలీస్ స్టేషన్ల పరిధిలో జరుగుతున్నాయి. దీనివల్ల ఆలస్యం కావడంతో పాటు సకాలంలో నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది.ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని హైడ్రా కోసం ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైడ్రా కమిషనర్ ఆదేశాలకు అనుగుణంగా కేసులో నమోదు చేసి విచారణ జరపనున్నారు. అనంతరం ఆయా కేసులకు సంబంధించి చర్యలను హైడ్రా తీసుకుంటుంది.

## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స.. కీలక పథకాన్ని ప్రకటించిన కేంద్ర మంత్రి



**న్యూఢిల్లీ:**కేంద్ర రోడ్డు రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమా దానికి గురైన బాధితులకు నగదు రహిత చికిత్స నుఅందించేందుకు ప్రత్యేక పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు.ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చులో గరిష్ఠంగా రూ.1.50 లక్షలు ఈ పథకం ద్వారా ప్రభుత్వమే భరిస్తుందని తెలి పారు. అయితే ఇది మొదటి ఏడు రోజుల చికిత్సకు అయ్యే బిల్లుకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రమాద ఘటన జరిగిన 24 గంటల్లోగా పోలీసులకు సమాచారాన్ని అందిస్తేనే ఈ స్కీం ద్వారా నగదు రహిత చికిత్సను పొందొచ్చని గడ్కరీ స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పారు. 2025 మార్చి నాటికి దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను అందిస్తామని గడ్కరీ తెలిపారు.పలు రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో కేంద్ర మంత్రి గడ్కరీ మంగళవారం సమావేశమయ్యారు. సమావేశం అనంతరం ఢిల్లీలోని భారత్ మండపంలో మీడియాతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలకే తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. 2024లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 1.8 లక్షల మంది చనిపోయారని..

అందులో 30 వేల మంది హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లే మరణించినట్లు తెలిపారు. మృతుల్లో 66 శాతం మంది 18 నుంచి 34 ఏండ్ల మధ్య వయస్సుగల వారే ఉండటం బాధాకర విషయమన్నారు. ఇక స్కూళ్లు, కాలేజీల్లో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల తప్పుల వల్ల 10,000 మంది పిల్లలు చనిపోయారని గడ్కరీ వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులు వాహనాలు నడపడం వల్ల మూడు వేల మంది మరణించినట్లు తెలిపారు.

## ఆర్మీ కెప్టెన్‌గా ఫోజులు.. మహిళల్ని మోసం చేసి లక్షల్లో వసూల్



**లక్నో:** ఒడిశాకు చెందిన 40 ఏళ్ల వ్యక్తి.. ఆర్మీ కెప్టెన్ అని చెప్పుకుంటూ.. మహిళల్ని మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాలాసోర్ జిల్లాకు చెందిన హైదర్ అలీ అనే వ్యక్తి.. రిలేషన్‌షిప్ పేరుతో మహిళలతో పరిచయం పెంచుకునేవాడు. ఆ తర్వాత వాళ్ల నుంచి లక్షల్లో డబ్బులు వసూల్ చేసేవాడు. పోలీసుల వివరాల ప్రకారం.. తన పేరు హర్తిక్ బిగ్లో అని, ఆర్మీ మెడికల్ కార్ప్స్ ఆఫీసర్‌ను అంటూ అతను పరిచయం చేసుకునేవాడు. ఆడవాళ్లతో పరిచయం పెంచుకున్నాక, ఏవేవో కారణాలు చెబుతూ వారి నుంచి డబ్బులు లాగేవాడు. డబ్బులు ముట్టిన తర్వాత ఇక అతను తన కమ్యూనికేషన్ ముగించేవాడు. ఆ తర్వాత మరో లొకేషన్‌కు వెళ్లి కొత్త టార్గెట్లను వెతికేవాడు అని తెలుస్తోంది. మహిళల్ని బెదిరించి వసూల్ చేసిన డబ్బుతో చాలా విలాసవంతమైన జీవితాన్ని గడిపేవాడు. అయితే లక్నోలో ఓ మహిళ పరిచయం అయిన తర్వాత సీన్ మారింది. అతనిపై పోలీసు ఫిర్యాదు ఇవ్వడంతో .. ఆ వ్యక్తి నాటకాలు బయటపడ్డాయి. హైదరాబాద్, కేరళ, కర్నాటక, బెంగాల్ రాష్ట్రాల్లో హైదర్ అలీ సెక్యూర్టీ సంస్థల్లో పనిచేశాడు. ప్రతి సిటీలోనూ

అతను మహిళల్ని వంచించినట్లు తెలుస్తోంది.ఆర్మీ దుస్తుల్లో ఉన్న ఫోటోలను అతను ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్స్‌లో పోస్టు చేసేవాడు. ఇండియన్ కమాండో హార్దిక్, ఆర్మన్‌బిగ్లో, ఆర్మీబెగ్లో, సోల్డర్జ్3889 పేర్లతో అతను ప్రొఫైల్స్ క్రియేట్ చేశాడు. ఆర్మీ దుస్తులు, త్రీస్టార్ ఫ్లాప్స్, ఆర్మీ బీరెట్, ఫేక్ ఆధార్ కార్డు, ఆర్మీ క్యాంటీన్ కార్డు లాంటి వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతనికి ఏమైనా క్రిమినల్ రికార్డు ఉందా లేదా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. తనతో శారీరక సంబంధం పెట్టుకుని, డబ్బులు ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తి పేర్కొన్నట్లు పోలీసు అధికారి నిపున్ అగర్వాల్ తెలిపారు. మతాన్ని చెప్పకుండానే అందరితో పరిచయం పెంచుకున్నట్లు తెలిసింది. అతని కాల్ రికార్డులను పరిశీలిస్తున్నారు. నలుగురు మహిళలతో లింకు ఉన్నట్లు నిందితుడు అలీ చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు.

## భారత్‌లో వన్‌ప్లస్ 13 సిరీస్ ఫోన్లు లాంచ్.. ఇవీ స్పెషిఫికేషన్స్..!



**హైదరాబాద్ :**టెక్ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వన్ ప్లస్ 13 ఫోన్‌ను భారత్‌లోకి వచ్చేశాయి. మంగళవారం నిర్వహించిన వింటర్ లాంచ్ ఈవెంట్‌లో తన ఫ్లాగ్ షిప్ ఫోన్ వన్‌ప్లస్ 13 సంస్థ గ్రాండ్‌గా లాంచ్ చేసింది.క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్‌తో వచ్చిన తొలి స్మార్ట్ ఫోన్ ఇది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.82 అంగుళాల క్వాడ్ హెచ్డీం అమోలెడ్ స్క్రీన్ కలిగి ఉంటుంది. 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తుంది. 32 ఎంపీ సెల్ఫీ కెమెరా, వెనుకవైపు 50 ఎంపీ 50 ఎంపీ అల్ట్రావైడ్, 50 ఎంపీ ట్రైప్రిజమ్ టెలిఫొటో కెమెరాలు ఉన్నాయి. 6000 ఎంఏహెచ్ బ్యాటరీతో 100 వాట్ సూపర్‌వూక్ ఫాస్ట్ ఛార్జింగ్, 50 వాట్ వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్ చేస్తుంది.వన్‌ప్లస్ 13 ఫోన్ స్టోరేజ్ వేరియంట్ ప్రారంభ ధర రూ.69,999, స్టోరేజ్ మోడల్ ధర రూ.76,999గా నిర్ణయించారు. ఇక 24ధర రూ.89 ,999గా ఉంది. ఈ ఫోన్లు అమెజాన్ సహా ఇతర ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌లో జనవరి 10 నుంచి ఈ ఫోన్లు అందుబాటులోకి రానున్నాయి. ఇక ఐసీఐసీఐ బ్యాంక్ కార్డ్ ద్వారా రూ.5 వేలు ఆఫర్ పొందొచ్చు. అదేవిధంగా రూ.7వేల వరకూ అదనపు ఎక్స్ఛేంజ్ ఆఫర్లు కూడా ఉన్నాయి.

## ఆ పేరుకు కళంకం తేవడం నాకు ఇష్టం లేదు : తమిళనాడు సీఎం

**తమిళనాడు :**అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అసెంబ్లీ వేదికగా స్పందించారు. ఈ అంశాన్ని అడ్డంపెట్టుకుని కొందరు సభ్యులు మాటిమాటికి అన్నా యూనివర్సిటీ పేరు ప్రస్తావించడాన్ని ఆయన తప్పుపట్టారు. యూనివర్సిటీలో విద్యార్థినిపై జరిగిన దారుణం ఎవరికీ ఆమోదయోగ్యం కాదని, అది దారుణమని వ్యాఖ్యానించారు.'సభలో చాలామంది సభ్యులు ఒక యూనివర్సిటీ పేరును ప్రస్తావిస్తూ మాట్లాడుతున్నారు. కానీ నేను ఆ యూనివర్సిటీ పేరును ప్రస్తావించదల్చుకోలేదు.



నేను ఆ పేరుకు కళంకం తేవాలనుకోవడం లేదు. ఎందుకంటే ఈ సభలో ఉన్నవారిలో చాలామందిని తయారు చేసింది ఆయనే. ఆ భావోద్వేగంతో నేను ఆ పేరును పక్కన పెడుతున్నా. చెన్నైలో విద్యార్థినిపై జరిగిన ఘటనను ఎవరూ ఆమోదించరు. విద్యార్థినిపై లైంగిక దాడి కరమైన చర్య' అని స్టాలిన్ వ్యాఖ్యానించారు.'సభలోని సభ్యులంతా లైంగిక దాడి ఘటనపై మాట్లాడారు. ఒక్కరు తప్ప మిగతా అందరూ నిజమైన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని చెడుగా చూపించడమే ఆ ఒక్క సభ్యుడి పని. కానీ నేను ఒక్కటే చెబుతున్నా. మా ప్రభుత్వం బాధితురాలికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటుంది. నేరం జరిగిన తర్వాత నిందితుడిని అరెస్ట్ చేయకపోయినా, అతడిని కాపాడే ప్రయత్నాలు జరిగినా ప్రభుత్వాన్ని నిందించవచ్చు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసినా, వేగంగా విచారణ చేయిస్తున్నా ప్రభుత్వాన్ని నిందించడమనేది రాజకీయ ప్రయోజనాల కోసమే' అని స్టాలిన్ ఆరోపించారు.అన్నా యూనివర్సిటీలో ఇటీవల 19 ఏళ్ల విద్యార్థినిపై గణశేఖరన్ అనే వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలు క్యాంపస్ భవనం వెనకాల తన స్నేహితుడితో మాట్లాడుతుండగా నిందితుడు చూశాడు. ఆమె స్నేహితుడిని బెదిరించి వెళ్లగొట్టి ఆమెపై లైంగిక దాడి చేశాడు. ఘటనపై

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## జాతరలో ఏనుగు బీభత్సం.. 17 మందికి గాయాలు..



**కేరళ :** కేరళ రాష్ట్రంలో నిర్వహించిన ఉత్సవాల్లో అపశృతి చోటు చేసుకుంది. ఉత్సవాల కోసం తీసుకొచ్చిన ఏనుగుల్లో ఒకటి జనాలపైకి దూసుకెళ్లి బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో 17 మంది గాయపడ్డారు. బుధవారం తెల్లవారుజామున 12:30 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మలప్పురం బీపీ అంగడి వద్ద మంగళవారం రాత్రి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఏనుగులను తీసుకొచ్చారు. ఉత్సవాలు జరుగుతుండగా.. ఉన్నట్టుండి ఓ ఏనుగు బీభత్సం సృష్టించింది. పెద్ద పెద్దగా శబ్దాలు చేస్తూ.. జనాల్లోకి దూసుకెళ్లింది. ఓ వ్యక్తిని తొండంతో ఎత్తి పక్కకు పడేసింది. ఈ ఘటనలో సదరు వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు తెలిసింది. ప్రస్తుతం అతడికి కొట్టకల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.
అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.కాగా, ఏనుగు ఒక్కసారిగా బీభత్సం సృష్టించడంతో జాతరకు వచ్చిన ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఏనుగు దాడి నుంచి తప్పించుకునేందుకు పరుగులు తీశారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ దుర్ఘటనలో సుమారు 17 మందికిపైగా గాయపడినట్లు స్థానిక అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని ఏనుగును బంధించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.

## తిరుమలలో పదిరోజుల పాటు ప్రత్యేక దర్శనాలు రద్దు : టీటీడీ చైర్మన్



**అమరావతి :** వైకుంఠ ద్వార దర్శనాల సందర్భంగా పదిరోజుల పాటు తిరుమలలో ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు లేఖల దర్శనం రద్దు చేసినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. ఈనెల 10 నుంచి వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో ఉత్తర ద్వారా దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశముండడంతో ప్రత్యేక దర్శనాల రద్దు చేసినట్టు బుధవారం మీడియా సమావేశంలో వెల్లడించారు.వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ అన్ని ఏర్పాట్లు చేసిందని వివరించారు. ఈనెల 10న ఉదయం 4.30 గంటలరే ప్రొటోకాల్ దర్శ నాలు , 8 గంటలకు సర్వదర్శనం ప్రారంభమవుతుందని తెలిపారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్వర్ణరథం ఊరేగింపు ఉంటుందని అన్నారు.టోకెన్లు కలిగిన భక్తులకు మా్ర తమే వైకుంఠ దర్శనాలకు అనుమతి ఉంటుందని మరోసారి స్పష్టం చేశారు. వైకుంఠ ద్వార దర్శ నా లకు తిరుపతిలోని ప్రత్యేక టోకెన్ల జారీ కేంద్రాల ద్వారా టోకెన్లు అందజేస్తున్నామని తెలిపారు.

## లైంగిక దాడిపై సీఎం స్టాలిన్ వ్యాఖ్యలు దురదృష్టకరం : బీజేపీ నేత సుధాకర్‌రెడ్డి



**తమిళనాడు :** అన్నా యూనివర్సిటీ లైంగిక దాడి ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అసెంబ్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలను అక్కడి బీజేపీ తప్పుపట్టింది. అసెంబ్లీలో సీఎం స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని తమిళనాడు బీజేపీ సహ ఇన్‌చార్జి సుధాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. నిందితుడు డీఎంకే సభ్యుడు కాదని, కేవలం డీఎంకే సానుభూతిపరుడు మాత్రమేనని సీఎం స్టాలిన్ చెప్పడం దారుణమని అన్నారు.అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడు డీఎంకే సభ్యుడు కాదని, కేవలం డీఎంకే సానుభూతిపరుడు మాత్రమేనని సీఎం ఎలా చెప్పగలిగారని సుధాకర్‌రెడ్డి ప్రశ్నించారు. నిందితుడు డీఎంకే సానుభూతిపరుడు కాబట్టే తాము ఘటనపై సీబీఐ దర్యాప్తు కోసం డిమాండ్ చేస్తున్నామని ఆయన చెప్పారు. ఘటనపై సీబీఐతో దర్యాప్తు చేయిస్తే అంతా సవ్యంగా ఉంటుందని అన్నారు.అన్నా యూనివర్సిటీ ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ నైతిక బాధ్యతతో స్పందిస్తారని తాము ఆశించామని, కానీ ఆయన స్పందన అందుకు విరుద్ధంగా ఉన్నదని సుధాకర్‌రెడ్డి విమర్శించారు. అన్నా వర్సిటీ అంశంపై సరిగా స్పందించకపోగా గవర్నర్‌పై విమర్శలకు దిగి.. అసలు విషయాన్ని మరుగున పడేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. తాము లైంగిక దాడిపై సీబీఐ దర్యాప్తునకు డిమాండ్ చేస్తున్నామని, లేదంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అన్నారు.

## ఢిల్లీ సీఎం బంగ్లా వద్దకు మీడియాతో వెళ్లిన ఆప్ నేతలు.. అడ్డుకున్న పోలీసులు



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోని సీఎం బంగ్లా వద్ద హైడ్రామా నెలకొన్నది. అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా ఉన్నప్పుడు షీష్ మహల్ ఆధునీకరణంలో భాగంగా టాయిలెట్‌లో గోల్డెన్ కమోడ్, స్విమ్మింగ్ పూల్, మినీ బార్ వంటివి ఏర్పాటు చేసుకున్నారని బీజేపీ ఆరోపించింది. ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ దీనిని ఖండించింది. ఈ నేపథ్యంలో బుధవారం రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ మీడియాతో కలిసి ఆ బంగ్లా వద్దకు వెళ్లారు. బీజేపీ ఆరోపణలు తప్పని నిరూపించేందుకు, 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లోని బంగ్లాలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. అయితే అక్కడ భారీగా మోహరించిన పోలీసులు ఆప్ నేతలను అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో వారు అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు.కాగా, ఈ సందర్భంగా ఆప్ నేతలు సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ బీజేపీపై మండిపడ్డారు. ఆ పార్టీ అబద్ధాలు బయటపడ్డాయని అన్నారు. 'సీఎం నివాసంలో బంగారు మరుగుదొడ్డి, స్విమ్మింగ్ పూల్, మినీ బార్ ఉన్నాయంటూ బీజేపీ నేతలు కొన్ని నెలలుగా గోల చేస్తున్నారు. ఇవాళ మీడియాతో పాటు ఇక్కడకు వచ్చాం. బీజేపీ నేతలు కూడా రావాలని కోరాం. వారు చెప్పిన బంగారు మరుగుదొడ్లు, స్విమ్మింగ్ పూల్ ఎక్కడ ఉన్నాయో చూడాలనుకున్నాం. అయితే పోలీసులు, వాటర్ ఫిరంగులను మోహరించారు.

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల్లో ఉద్రిక్తత.. మరో మహిళా రైతు ఆత్మహత్యాయత్నం



**జయశంకర్ భూపాలపల్లి :** చిన్న కాళేశ్వరం కెనాల్ పనుల్లో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల పరిధిలోని ఎల్కేశ్వ రం గ్రామంలో చేపట్టిన చిన్నకాళేశ్వరం ప్రాజెక్ట్ పనులను భూనిర్వాసిత రైతులు అడ్డుకున్నారు. మూడు రోజులుగా గ్రామంలోని భూనిర్వాసిత రైతులు తమ భూములకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే.తాజాగా బుధవారం మెయిన్ కెనాల్ నిర్మాణ పనులు చేపడుతుండటంతో ప్రభుత్వ తీరుపై ఆగ్రహిం చిన రైతులు తమ భూములు లాక్కుంటున్నారని పురుగుల మందు తాగి జేసీబీకి అడ్డంగా పడుకున్నారు. ఈ క్రమంలో కమల అనే మహిళా రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.

# ప్రముఖ వ్యాపారవేత్తపై లైంగిక ఆరోపణలు.. చేసింది ఆయన సోదరే



**న్యూఢిల్లీ:** తనకు మూడేళ్ల వయసు ఉన్నప్పటి నుంచి ఈ దారుణాలను అనుభవించినట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ప్రముఖ వ్యాపారవేత్త.. ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్టమన్ పై ఆయన సోదరి సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలతో ఆయన పెను వివాదంలో చిక్కుకున్నారు. గడిచిన దశాబ్ద కాలం నుంచి శామ్ ఆల్టమన్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడు తున్నాడంటూ ఆమె ఆరోపించారు. ఈ మేరకు మిస్సోరీ డిస్ట్రిక్ట్ కోర్టులో ఆమె దావా వేశారు. తనకు మూడేళ్ల వయసు ఉన్నప్పటి నుంచి ఈ దారుణాలను అనుభవించినట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఈ ఆరోపణలు సంచలనంగా మారాయి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరిన్ని కీలక విషయాలను వెల్లడించారు. మిస్సోరీలోని క్లాటన్లో గల తమ ఇంటిలోనే తాను వేధింపులను ఎదుర్కొన్నట్లు ఆమె వెల్లడించారు. అప్పుడు తనకు మూడేళ్లు ఉంటాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. శామ్‌కు 12 ఏళ్లు ఉన్నాయని, 1997 నుంచి 2006 వరకు అతడు తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు అంటూ ఫిర్యాదు చేశారు. వారానికి అనేక సందర్భాలలో ఈ ఇబ్బందిని ఎదుర్కోవాల్సి వచ్చినట్లు వెల్లడించారు. ఈ దారుణమైన అనుభవాలతోనే తాను తీవ్ర ఒత్తిడికి లోనైనట్లు పేర్కొన్నారు.మానసికంగానూ తీవ్రమైన కుంగుబాటుకు గురై ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డిప్రెషన్ భవిష్యత్తులోనూ కొనసాగుతుందేమోనన్న ఆందోళనను ఆమె తాజాగా వ్యక్తం చేశారు. ఇదంతా ఆమె తన దావాలో పేర్కొన్నారు. ఈ తరహా ఆరోపణలతో కూడిన పోస్టును గతంలో ఆమె ఎక్స్ వేదికగా పెట్టారు. అయితే.. ఈసారి ఆమె నేరుగా కోర్టును ఆశ్రయించడంతో ప్రస్తుతం దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారం ఎటు దారి తీస్తుందో అని సర్వత్రా ఆసక్తి నెలకొంది.తన సోదరి చేసిన ఆరోపణలపై శామ్ కూడా స్పందించారు. సోదరి ఆరోపణలను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు శామ్ ఆల్టమన్, ఆయన తల్లి, సోదరులు సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. ఆమె మానసిక పరిస్థితి సరిగాలేదని ఈ సందర్భంగా ఆరోపించారు. ఆమె ఆరోగ్యం పట్ల తాము చాలా ఆందోళనకు గురవుతున్నామని వెల్లడించారు. మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న ఓ కుటుంబ సభ్యురాలిని జాగ్రత్తగా చూసుకోవడం చాలా కష్టమైన పనిగా వ్యాఖ్యాని ంచారు. ఆయనకు అండగా ఉండేందుకు తాము చాలా ఏళ్లుగా ప్రయత్నిస్తున్నామని, ఆర్థికంగానూ సాయం చేస్తున్నామని వివరి ంచారు. ఎన్ని చేస్తున్నప్పటికీ ఆమె తమను ఇంకా డబ్బు కోసం డిమాండ్ చేస్తూనే ఉందని పేర్కొన్నారు.తమ కుటుంబంపై, ముఖ్యంగా శామ్ పై అవాస్తవ ఆరోపణలు చేసి తమను మరింత ఎక్కువ బాధపెట్టిందని ఈ సందర్భంగా ఈ లేఖలో పేర్కొన్నారు. ఆమె గోపిక దృష్ట్యా తాము దీనిపై బహిరంగంగా స్పందించకూడదని అనుకుంటున్నట్లు వెల్లడించారు. కానీ.. ఇప్పుడు ఆమె శామ్ పై కోర్టుకు వెళ్లడంతో ఈ ప్రకటన విడుదల చేయాల్సి వచ్చినట్లు ఆమె కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.శామ్ కుటుంబ సభ్యులు మరిన్ని విషయాలపైనా స్పందించారు. తండ్రి నిధులను అక్రమంగా అట్టి పెట్టుకొని సొంత కుటుంబ సభ్యులపైనే ఆరోపణలకు దిగిందంటూ వ్యాఖ్యానించారు. ఇప్పుడు మరింత దిగజారి శామ్ తను లైంగికంగా వేధించాడంటూ చెబుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ అవాస్తమని తేల్చి చెప్పేశారు. ఇటువంటి పరిస్థితుల్లో తమ కుటుంబ గోపి అతను గౌరవించాలని ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఇకనైనా ఆమెకు మానసిక ప్రశాంతత చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు కుటుంబ సభ్యు లు ఆ ప్రకటనలో వివరించారు. ఇదిలా ఉంటే శామ్ పై ఆరోపణ చేసిన ఆయన సోదరి గడిచిన కొన్నాళ్లుగా కుటుం బానికి దూరంగా ఉంటూ వస్తున్నారు.
ఈ క్రమంలోనే ఆమె ఈ సంచలన ఆరోపణలు చేయడం తోపాటు కోర్టును ఆశ్రయించారు. ఇదిలా ఉంటే ఏఐ చాట్ జిపిటి సృష్టికర్తగా, ఓపెన్ ఏఐ సంస్థ సీఈఓగా శామ్ ఆల్టమన్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపును సంపా దించుకున్నారు. గతేడాది ఆయనను ఈ సంస్థ తొలగించింది. ఇది అప్పట్లోనే పెద్ద వివా దానికి దారితీసింది. ఉద్యోగులు, వాటాదారుల నుంచి తీవ్ర వ్యతి రేకత రావడంతో కంపెనీ బోర్డు ఆయనను తిరిగి తీసుకుంది.

# చైనాలో బీభత్సం సృష్టిస్తోన్న వైరస్ భారత్ లో ఎందుకు కాదు?

**న్యూఢిల్లీ:** ట్రావెల్ హిస్టరీ లేకపోయినా ఈ వ్యాధి సోకుతుండటంపై చర్చ జరుగుతుందని అంటున్నారు.చైనాలో కలకలం రేపుతోన్నట్లు చెబుతున్న హ్యూమన్ మెటానిమో వైరస్ (హెచ్ఎంపీవీ) కేసులు దేశంలోనూ నమోదవుతుండటం తీవ్ర కలవరం కలిగిస్తోందని అంటున్నారు. ట్రావెల్ హిస్టరీ లేకపోయినా ఈ వ్యాధి సోకుతుండటంపై చర్చ జరుగుతుందని అంటున్నారు. ఈ సమయంలో బీజేపీ నేతలు ఈ వైరస్ పై స్పందిస్తున్న తీరు ఆసక్తికరంగా మారింది.అవును... ప్రస్తుతం దేశంలో హ్యూమన్ మెటానిమో వైరస్ (హెచ్ఎంపీవీ) కేసులు నమోదవుతుండటం వేళ కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా స్పందించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... ఈ వైరస్ కొత్తదేమీ కాదని.. భయపడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. పరిస్థితిని ఐసీఎంఆర్, ఎన్సీడీసీ నిశితంగా గమనిస్తున్నాయని తెలిపారు.అదేవిధంగా... హెచ్ఎంపీవీ కొత్త వైరస్ కాదని ఆరోగ్య రంగ నిపుణులు స్పష్టం చేశారని.. ఈ వైరస్ ని 2001 లోనే గుర్తించారని.. అన్ని వయసుల వారినీ ఇది



ప్రభావితం చేస్తుందని.. ఇది చాలా ఏళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తిలో ఉందని జేపీ నడ్డా వెల్లడించారు. అయితే... కర్ణాటకకు చెందిన బీజేపీ నేతలు మాత్రం ఈ వైరస్ పై కాస్త గట్టిగానే మాట్లాడుతున్నారు!ఈ వైరస్ కి సంబంధించిన తొలి కేసులు కర్ణాటకలో నమోదైన నేపథ్యంలో.. ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దినేశ్ గుండూరావు మాట్లాడుతూ.. ఈ వైరస్ పట్ల ప్రజలు ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తరహాలోనే ఈయన స్పందించారు! దీంతో.. కర్ణాటక బీజేపీ నేతలు మాత్రం సీరియస్ గా రియాక్ట్ అవుతున్నారు!
ఇందులో భాగంగా... ఈ కొత్త వైరస్ ప్రభావం గురించి ఏమీ తెలియనప్పుడు తేలిగ్గా తీసుకోవద్దని.. ఈ వైరస్ చైనాలో బీభత్సం సృష్టిస్తోందని.. అక్కడి చిన్నారులు ఆస్పత్రుల పాలయ్యారని.. ఈ క్రమంలో ఈ వైరస్ వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని.. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసిందని బీజేపీ నేత ఆర్. అశోక తెలిపారు.దీంతో... చైనాలో ఈ వైరస్ చిన్నారుల ప్రాణాలను హరిస్తుందని కర్ణాటక బీజేపీ నేతలు చెబుతుండగా.. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి.. దీనిపై పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నట్లుగా వ్యాఖ్యానించారనే చర్చ మొదలైందని అంటున్నారు. వీరిద్దరి మాటలను తీసుకుంటే.. చైనాలో అంత బీభత్సం సృష్టిస్తోన్న వైరస్ భారత్ లో మాత్రం ఎందుకు ప్రమాదం కాదు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని అంటున్నారు.

## హిమాలయాలు ప్రకోపిస్తే కల్లోలమేనా ?


**హైదరాబాద్ :** మంచుతో మంచిగా ఉండే ఈ కొండలు ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని ప్రభోదిస్తూంటాయి.
హిమగిరి సొగసులు మురిపించునూ మనసులు అని కవులు పాడుకుంటారు. నిజమే ఎత్తైన హిమాలయాలు ఎంతో మానసిక ఆనందాన్ని ప్రకృతి ప్రేమికులకు ఇస్తాయి. ఆధ్యాత్మిక పరులకు అక్కడ ఎంతో ప్రశాంతత కనిపిస్తుంది. యోగులు అంతా అక్కడే ఉంటారు. మంచుతో మంచిగా ఉండే ఈ కొండలు ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని ప్రభోదిస్తూంటాయి.అయితే ప్రకృతిలో అన్నీ కూడా భాగమే. ఎపుడు ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియదు. ఇక అందమైన హిమాలయాలు ప్రకోపిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తాజాగా మంగళవారం టిబెట్ నేపాల్ పరిసరాలలో సంభవించిన తీవ్ర భూకంపానికి 130 మంది దాకా మరణించారు. వందలాది మంది క్షతగాత్రులు అయ్యారు.ఈ పెను ప్రకృతి విపత్తుతో భారీ నష్టం సంభవించింది. ఏకంగా గంటల వ్యవధిలో ఆరేడు సార్లు భూమి కంపించింది అని నిపుణులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే హిమాలయాల్లో భూకంపం వచ్చిందని దాని ప్రభావమే నేపాల్ టిబెట్ సరిహద్దులలో కనిపించిందని అంటున్నారు.' 7.1 మాగ్నిట్యూడ్ తో భారీ భూకంపం రావడం వల్ల నేపాల్ టిబెట్ నే కాదు ఉత్తర భారత దేశం అంతా వణికిపోయింది.
ఇక టిబెట్ రాజధాని లాసాకు నైరుతి దిశలో 400 కిలోమీటర్ల దూరంలో టింగ్రీ కౌంటీలో భూకంప కేంద్రం ఉన్నట్లుగా గుర్తించారు. ఇక హిమాలయాలల్లో రానున్న కాలంలో భూకంపాలు వచ్చే ప్రమాదం ఉందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికి నాలుగు సార్లు హిమాలయాలల ప్రాంతంలో భూకంపాలు వచ్చినట్లుగా చెబుతున్నారు.రానున్న కాలంలో 8 నుంచి ఎక్కువ స్థాయిలోనే మాగ్నిట్యూడ్ తీవ్రతతో భారీ భూకంపాలు హిమాలయాల్లో సంభవించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.



హిమాలయాల ప్రాంతంలో ఇండియన్ టెక్టోనిక్ ప్లేట్ ఆసియా టెక్టోనిక్ ప్లేట్ ని ముందుకు నెడుతోంది అని అంటున్నారు. ఇలా భూ అంతర భాగంలో జరిగే భారీ సంఘర్షణల వల్లనే భూకంపాలు వస్తున్నాయని అంటున్నారు.ఇక హిమాలయాల చరిత్ర చూస్తే అవి వేల కోట్ల ఏళ్ళ క్రితం ఇలాంటి భూకంపాల వల్లనే ఉద్భవించాయని చెబుతున్నారు. ఇక ప్రతీ ఏటా ఇండియన్ టెక్టోనిక్ ప్లేట్ కొన్ని మిల్లీమీటర్ల మేర ఉత్తర దిశగా ముందుకు నెడుతోందని దాని ఫలితంగా హిమాలయాల ఎత్తు కూడా నెమ్మదిగా పెరుగుతోంది అని అంటున్నారు.ఈ నేపధ్యం నుంచి చూసినపుడు హిమాలయాలలో ఏదో ఒక రోజు భారీ భూకంపాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అది రేపు అయినా కావచ్చు లేదా పదేళ్ళు వందేళ్ళ కాలమైనా పట్టవచ్చు కానీ భూకంపాలు మాత్రం హిమాలయాల నుంచి వచ్చే అవకాశాలు కచ్చితంగా ఉన్నాయని అంటున్నారు. అదే జరిగితే ఉత్తరాదిన ఉన్న ప్రాంతాలకు చాలా ఇబ్బంది అవుతుందని కూడా అంటున్నారు.దీనికి గతంలో జరిగిన సంఘటనలు ఉదహరిస్తున్నారు. 1897లో షిల్లాంగులో అలాగే 1905లో కాంగ్రాలో,చేస్తున్నారు.

## కోవిడ్ కి ముందు నుంచీ వణికిస్తున్న వైరస్ ల గురించి తెలుసా?

**హైదరాబాద్ :** సాధారణంగా ఈ తరం వారికి ప్రపంచాన్ని వణికించిన కరోనా వైరస్ (కోవిడ్-19) గురించి మాత్రమే అనుభవం ఉన్న పరిస్థితి.సాధారణంగా ఈ తరం వారికి ప్రపంచాన్ని వణికించిన కరోనా వైరస్ (కోవిడ్-19) గురించి మాత్రమే అనుభవం ఉన్న పరిస్థితి. ఈ క్రమంలో... తాజాగా చైనాలో పుట్టిన మరో మహమ్మారి హ్యూమన్ మెటా నిమో వైరస్ (హెచ్ఎంపీవీ) భారత్ లో కలకలం సృష్టించడం మొదలుపెట్టింది. అయితే.. ఎలాంటి భయాందోళనలు అవసరం లేదు అని కేంద్ర ప్రభుత్వం చెప్పుకొస్తుంది. కాకపోతే... గతానుభవాలను దృష్టిలో ఉంచుకున్న ప్రజలు మాత్రం తీవ్ర భయాందోళనలు చెందుతున్నారని అంటున్నారు. ప్రధానంగా.. కోవిడ్ సమయంలోనూ మొదట్లో ఇలాంటి రియాక్షన్సే వచ్చాయని.. అయితే, అతి తక్కువ సమయంలో ఆ వైరస్ మొత్తం వ్యాపించి జీవితాలను తలకిందులు చేసేసిందని చెబుతున్నారు. స్వీయ రక్షణ చర్యలు చేపడుతున్నారు! కొత్తది కాని హెచ్ఎంపీవీ ఏమిటి? దాని గురించి మనకెంత తెలుసు? పైగా సరిగ్గా ఇదే సమయంలో మహా కుంభమేళా జరగనుండటం.. 45 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి సుమారు 40 కోట్ల మంది హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని చెబుతుండటంతో... ఈ వైరస్ వ్యాప్తిపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమయంలో కరోనా కంటే ముందు నుంచీ ప్రపంచాన్ని అల్లల్లాడిస్తున్న 10 వైరస్ ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం...! వాస్తవానికి ప్రపంచంలో కొన్ని లక్షల వైరస్ లు ఉంటాయని చెబుతారు. వీటి సంఖ్య 3.2 లక్షలు అని అంటారు. అయితే.. వీటిలో కొన్ని మాత్రమే అత్యంత ప్రమదకారమైనవి. ఇవి ప్రతీ ఏటా ప్రపంచవ్యాప్తంగా ఎంతో



మంది ప్రాణాలను హరించేస్తుంటాయి. వారి సంఖ్య సుమారు 15 మిలియన్ల వరకూ ఉంటుందని చెబుతున్నారు. చైనాలో కలకలం.. భారత్ లో కలవరం.. యూఎస్ లో మరణం! అలాంటి 10 వైరస్ ల వివరాలు ఇప్పుడు చూద్దామ్..! రోటా వైరస్: శిశువులు, చిన్నపిల్లలలో అతిసార వ్యాధికి కారణమయ్యేవి ఈ రోటా వైరస్ లు. అందుకే వీటిని చైల్డ్ కిల్లర్ వైరస్ అని కూడా అంటారు. ప్రపంచంలోని దాదాపూ ప్రతీ బిడ్డ.. తనకు ఐదేళ్లు వచ్చే లోపు కనీసం ఒక్కసారైనా ఈ వైరస్ బారిన పడతారని చెబుతుంటారు. ఫలితంగా.. ఏటా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 5 లక్షల మంది పిల్లలను ఈ వైరస్ బలి తీసుకుంటుందని అంటున్నారు. ఇది మల, నోటి మార్గాల ద్వారా వ్యాపిస్తుంది.తాజా రిపోర్టు.. కాఫీ.. టీ తాగితే ఆ క్యాన్సర్లకు చెక్! చికెన్ ఫాక్స్ (మశూచి): మశూచి అనేది ఓ భయంకరమైన అంటువ్యాధి. చికెన్ ఫాక్స్ వైరస్ అనే చిన్న క్రిముల ద్వారా వచ్చే ఈ చర్మ వ్యాధినే స్మాల్ ఫాక్స్, స్ఫోటకం, చిన్న అమ్మవారు అని రకరకాల పేర్లతో పిలుస్తారు. ఈ వైరస్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా 30 నుంచి 50 కోట్ల మంది మరణించినట్లు చెబుతారు. అయితే... దీనికి సంబంధించిన వ్యాక్సిన్ ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి రావడంతో మశూచి కనిపించడం చాలా అరుదుగా మారింది. తట్టు (మీజిల్స్): అవసరం లేకున్నా గర్భసంచి తొలగింపు.. ఏపీ, టీఎస్ మిజిల్స్ అని పిలుస్తారు.

## సంస్కృతికి ప్రతిబింబం...
# పండుగలు



- సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలి
- టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్
- టీఎన్జీవో ఆధ్వర్యంలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు
- కలెక్టరేట్ లో మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలు
- విజేతలకు బహుమతుల ప్రదానం

**సిద్దిపేట, జనవరి 8**



పండుగలు సంస్కృతిని ప్రతిబింబిస్తాయని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్ అన్నారు. టీఎన్జీవోస్ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించారు. మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మహిళా ఉద్యోగులు, జిల్లా మహిళా ఉద్యోగులకు కలెక్టరేట్ లో ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ఎన్నో ఒత్తిళ్లకు తలొగ్గి మహిళలు ఉద్యోగం చేస్తున్నారని, వారందరికీ కూడా ముగ్గుల పోటీ నిర్వహిం చడం సంతోషంగా ఉందన్నారు. ఆడవాళ్లపై జరుగుతున్న అఘాయిత్యాలు, ఆడవాళ్లు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలపై ముగ్గులు వేయడం బాగుందన్నారు. ముగ్గుల పోటీకి జడ్జిలుగా వ్యవహరించిన జిల్లా అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ, డీఆర్ఓ, ఆడిట్ ఆఫీసర్ అగ్రికల్చర్ ఆఫీసర్, ఆర్టికల్చర్ అధికారులు వ్యవహరించారు. కార్యక్రమంలో సహ అధ్యక్షులు నిమ్మ సురేందర్ రెడ్డి, కోశాధికారి అశ్వ అహ్మద్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు నాగేశ్, కార్యదర్శి సుమన్, వినయ సుకుమారి, జబీనా సుల్తానా, జమునరాని, అరుణ, అనురాధ, శ్యామల దేవి, శ్వేత, ప్రియాంక, మౌనిక, సాయి, శ్రీకాంత్, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా వంగ తిరుమల రెడ్డి

## - సిద్దిపేటలో రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక







**సిద్దిపేట, జనవరి 8**

సిద్దిపేట రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా వంగ తిరుమలరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం సిద్దిపేటలో రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నర్రా రామ చంద్ర రెడ్డి, జనరల్ సెక్రెటరీగా సద్ది నాగ రాజు రెడ్డి, జాయింట్ సెక్రటరీగా అంకిళ్ల వేణుగోపాల్ రెడ్డి, కోశాధికారిగా అంకిల్ల వెంకటేశ్వర్ రెడ్డి లు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మాధవరెడ్డిగారి గోపాల్ రెడ్డి, తడిసిన సుమన్ రెడ్డి, ముద్దం రామచంద్రారెడ్డి, రావిపల్లి ప్రవీణ్ రెడ్డి, అందే శ్రీనివాస్ రెడ్డి, శారకొండ రవీందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తిరుమలరెడ్డి మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి ఒక్కరి సహకారంతో రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు కృషి చేస్తామన్నారు. కమిటీ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి, ఎన్నికల నిర్వహణ అధికారులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## అలామా వరల్డ్ వైడ్ కాంపిటేషన్ విజేతగా
# లలీత్ కుమార్

- అభినందనలు తెలిపిన మెరిడియన్ హైస్కూల్ చైర్మెన్లు దేవేందర్ రెడ్డి, రాజావేంకట్ రెడ్డి

**సిద్దిపేట, జనవరి 8:** మెరిడియన్ హైస్కూల్ బ్రాంచ్ -2 లో చదువుతున్న 5వ తరగతి విద్యార్థి ఎ.లలీత్ కుమార్ అలామా వరల్డ్ వైడ్ కాంపిటేషన్ లో అబాకస్ అండ్ మెంటల్ అరిథ్మెటిక్ లో మొదటి విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్లు దేవేందర్ రెడ్డి, రాజ వెంకట రెడ్డి, ప్రిన్సిపాల్ దినేష్ అభినందించారు. లలీత్ కుమార్ విజయం మన పాఠశాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులు పాల్గొన్నారని అందులో మన స్కూల్ విద్యార్థి మొదట




విజేతగా నిలవడం గర్వంగా ఉందని కొనియాడారు.

## రైతుబంధు
# పదిహేను వేలివ్వాలి



- బీఆర్ఎస్ నాయకులు
- సిద్దిపేట - సిరిసిల్ల రోడ్డుపై, ఇర్కోడ్ జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన

**సిద్దిపేట, జనవరి 8**



ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతుబంధు రూ. 15 వేలు ఇవ్వాలని బీఆర్ ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్న తీరును నిరసిస్తూ బుధవారం నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామం వద్ద సిద్దిపేట – సిరిసిల్ల రోడ్డు పై, ఇర్కోడ్ జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతు భరోసా కింద ఎకరానికి ఏటా 15 వేలు ఇస్తామని చెప్పి వంచించిన కాంగ్రెస్ సర్కారు ఇప్పుడు ఎకరానికి రూ.12 వేలే ఇస్తామంటూ రైతులను మోసం చేయడమే అవుతోందన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని మళ్లీ మళ్లీ నిరూపించుకున్నదని మండిపడ్డారు. ఎన్నికల హామీలు నెరవేర్చేదాకా ప్రజల పక్షాన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎల్లారెడ్డి,ఆంజనేయులు, బాలమల్లు ,బాల్ రెడ్డి,యాద య్య,పరమేశ్వర్ గౌడ్,లింగారెడ్డి,మోహన్ రెడ్డి, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## నేడు సిద్దిపేటలో ఎమ్మార్పీఎస్
# ప్రచార యాత్ర ప్రారంభం

- ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలి
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెర్క పర్శరాం

**సిద్దిపేట, జనవరి 8**



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమ ప్రచార రథ యాత్ర గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబెద్కర్ చౌరస్తా వద్ద ప్రారంభ మవుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెర్క పర్శరాం తెలిపారు. బుధవారం సిద్దిపేట అంబెద్కర్ నగర్ మాదిగ కుల సంఘంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ప్రచార రథయాత్ర సిద్దిపేటలో ప్రారంభం అవుతుందని, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగ కుల సభ్యులు పాల్గొని విజాయవంతం చేయాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు 500 డప్పులతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్ చార్జి మల్లిగారి యాదగిరి మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి చుంచు రమేశ్, ఎంకేఎం జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్ చార్జి ఇనుప సురేశ్, మాదిగ కుల సంఘం పెద్ద మనుషులు పెర్క దర్గయ్య, పుట్ల అశోక్, బయ్యారం ఇస్తరి, జువ్వన్న శంకర్, పెర్క నాంపల్లి, పుట్ల వీరయ్య, నరసయ్య, కిష్టయ్య, నాగయ్య, మల్లేశం, జువ్వన్న ప్రసాద్, గుడికందుల నరేశ్, బయ్యారం యాదగిరి, శంకరయ్య, సంతోశ్, భిక్షపతి, కిట్టు, విజయ్, సాయి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# శంభు లింగేశ్వర ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ



**కొండపాక, జనవరి 8**

కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలోని కొలువైన పురాతన ప్రాశస్త్యం కలిగిన శైవ క్షేత్రం శ్రీ స్వయంభు దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రికను బుధవారం ఆలయ ఆవరణలో ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు, నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర సేవా సమితి, చైర్మన్ మంచాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 24, 25, 26 తేదీలలో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి ఉత్సవాలను తిలకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్, సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, అనంతుల నరేందర్, మంచాల కృష్ణమూర్తి, గోనె శ్రీనివాస్, అమిరిశెట్టి వెంకటేశం, నూనె కుమార్ యాదవ్, వడ్లకొండ శ్రీనివాస్, మంచాల చిన్న శ్రీనివాస్, దేషాయి రెడ్డి, పబ్బోజు శ్రీనివాస్, పబ్బొజు రాజయ్య, పిల్లి నాగరాజు, నాయకులు, తాజా మాజీ సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్ గౌడ్, గుండెల్లి ఆంజనేయులు, రామ్మోహన్, అరెపల్లి శ్రీనివాస్ గౌడ్, మల్లికార్జున్, భాస్కర్, చిరంజీవి, లింగం గౌడ్, శివకుమార్, శ్రీహరి, రాజు, స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily


# బంధంకుంట చెరువులో అక్రమ అనుమతులు ఇచ్చిన అధికారులను సస్పెండ్ చేయాలన్న ఆకులు సతీష్

**చెరువులను కాపాడాలన్న ప్రభుత్వం మాటను బేకాతర్ చేసుకున్న అధికారులు**
**ఎఫ్టిఎల్ లో నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదు చేస్తామన్న ఆకుల సతీష్**









**నిజాంపేట్ మున్సిపల్** కార్పొరేషన్,బాచుపల్లి గ్రామం, సర్వే నెంబర్253/బి బంధం కుంట చెరువు ఆనుకొని విజన్ కన్స్ట్రక్షన్ ఇరిగేషన్ ఎన్ ఓ సి అనుమతులు లేకుండా, చెరువు ఎఫ్ టి ఎల్/బఫర్ జోన్ నందు నిజాంపేట్ మున్సిపల్ గత కమిషనర్ రామకృష్ణ , టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్ టి పి ఓ ప్రశాంతి కలిసి చేరువులేదని తప్పుడు సైట్ విజిట్ రిపోర్ట్ ఇవ్వడం కాకుండా, నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేషన్కి అర్హత లేకుండా జి౦5 అంతస్తుల నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం కాకుండా, అక్రమ నిర్మాణం జరుగుతున్న ఫిర్యాదు చేసిన హెచ్ఎండిఏ ,ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని నిజాంపేట్ కార్పొరేషన్ మేనేజర్కి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వేనెంబర్ 253, బాచుపల్లి గ్రామం నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో బంధం కుంట చెరువు ( చెరువు నెంబర్: 2858) ఎఫ్ టి ఎల్/బఫర్ జోన్(ఆర్ 10,11,12, ఆర్ 13) లోకి వస్తున్న దాదా 899 స్థలంలో భారీ భవన్ నిర్మాణానికి టిఎస్ బి పాస్ ద్వారా ఎలాంటి చెరువు లేదని ఇరిగేషన్ శాఖ ఎన్ఓసి అవసరం లేకుండానే అక్రమ మార్గంలో అనుమతులు ఇచ్చి చెరువు ఎఫ్ టి ఎల్/ బఫర్ జోన్ ఆక్రమణకి హెచ్ఎండీఏ అధికారులు , నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సహకరించడం బాధాకరం, బాచుపల్లి బంధం కుంట ఎఫ్ టి ఎల్/బఫర్ జోన్ (ఆర్ 10,11,12, ఆర్ 13) కోఆర్డినేట్స్ మధ్యలో ఈ భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా చెరువు ఎఫ్ టి ఎల్/ బఫర్ జోన్ ఆక్రమించుకొని, అక్రమ మార్గంలో విజన్ కన్స్ట్రక్షన్ కంపెనీ తప్పుడు పత్రాలు సమర్పించి, నిజాంపేట్ మున్సిపల్ అధికారులను మేనేజ్ చేసి చెరువు నందు ఇరిగేషన్ శాఖ అనుమతులు లేకుండా టి ఎస్ బి పాస్ నుంచి అనుమతులు ఏ విధంగా వచ్చాయో అధికారులే సమాధానం చెప్పాలన్నారు. విజన్ కన్స్ట్రక్షన్ కంపెనీ చెరువు ఆక్రమణ, అక్రమ అనుమతుల కాకుండా చాలా వేగంగా నిర్మాణం పూర్తి చేస్తూ ప్లాట్ /అమ్మడం ప్రజల్ని మళ్లీ మోసం చేసినట్టే కదా, చెరువు ఎఫ్ టి ఎల్/ బఫర్ జోన్ ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు ఏమాత్రం కూడా చర్యలు తీసుకోకుండా చెరువు అక్రమ నిర్మాణం చేస్తున్న విజన్ కన్స్ట్రక్షన్ కంపెనీకి నిజాంపేట్ మున్సిపల్ అధికారులు సహకరించడం, చూస్తే బంధం కుంట చెరువు అతి త్వరలోనే పూర్తిగా కబ్జా జరిగే అవకాశం కలదు, అంతేకాకుండా విజన్ కన్స్ట్రక్షన్ కంపెనీ చెరువు ఎఫ్ టి ఎల్ నందు పూడ్చి వేస్తూ మరియు కనక్షన్లు సంబంధించిన మెటీరియల్ కూడా చెరువు ఎఫ్ టీ ఎల్ లో వేస్తూ, కొద్ది కొద్దిగా మట్టి పోస్తూ, మరి కొద్ది రోజుల్లో చెరువు మరి కొంత స్థలాన్ని కబ్జా చేసుకుని నిర్మాణ అనుమతులు పొందే అవకాశం కలదు. కావున ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు సరైన అనుమతులు తీసుకోకుండా చెరువులో నిర్మాణాన్ని పొంది నిర్మాణం చేస్తున్న విజన్ కన్స్ట్రక్షన్ కంపెనీ అనుమతులని తక్షణమే రద్దు చేయడం కాకుండా నిర్మాణాన్ని కూల్చివేసి, ఎఫ్ టి ఎల్/బఫర్ జోన్ అక్రమించిన వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి బంధం కుంట చెరువుని కాపాడాలని, అదేవిధంగా నిజాంపేట్ టౌన్ ప్లానింగ్ అధికారి సైట్ విసిట్ రిపోర్ట్లో చెరువు లేదని పేర్కొనడం, గత నిజాంపేట్ కమిషనర్ రామకృష్ణ /టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస/ టిపిఓ ప్రశాంతి అనుమతులు ఇవ్వడం చెరువుల కబ్జాకి బాహటంగానే మద్దతు ఇవ్వడం పై తక్షణమే చర్యలు తీసుకోవాలి, అదేవిధంగా ఇరిగేషన్ డి ఈ శ్రీనివాస్ ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా సహకరించడం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు అనుమతులు ఇచ్చిన అధికారులను ఉద్యోగాల నుండి తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, కవిత రెడ్డి, అరుణ్ రావు, సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కమిటీ నియామకం



**మేడ్చల్ జిల్లా,**
తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా పృథ్వీ మంగళవారం రాత్రి నియమితులయ్యారు. అసోసియేట్ అధ్యక్షులుగా నవీన్ రెడ్డి, సంపత్, ఉపాధ్యక్షులుగా సునీల్, దుర్గాభవాని, శెర్పాల్ నాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సైదిరెడ్డి ఫారుక్ కార్యదర్శులుగా చంద్రకళ, నవీన్, మహేందర్, అభిలాష్. సంయుక్త కార్యదర్శిగా బలరాం వినయ్, రవి, విజయ్ కుమార్, కోశాధికారిగా శ్యామ్ సన్పాల్, నియమితులయ్యారు, కార్యవర్గ సభ్యులుగా మహేందర్, వినయ్, నరసింహ, రతన్ రాజా ఎన్నికయ్యారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్షం ప్రకటించారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, సెక్రెటరీ జనరల్ జనరల్ పూల్ సింగ్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేస్తూ సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి ఉంచాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేలా కృషి చేస్తూ ప్రభుత్వంతో సమన్వయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిజిటిఏ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రాజేష్, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్, అసోసియేట్ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ం

## దుబ్బాక బాలాజీ దేవాలయంకు భద్రాచల ముక్కోటి ఏకాదశి ఆహ్వాన పత్రిక

### అందజేసిన సంస్థ అధ్యక్షులు: రామకోటి రామరాజు



**సిద్ధిపేట జిల్లా, .** భద్రాచల దేవస్థాన ముక్కోటి ఏకాదశి ప్రత్యేక ఆహ్వాన పత్రికను బుధవారం నాడు దుబ్బాకలో ప్రసిద్ధి చెందిన శ్రీ బాలాజీ దేవాలయం (మరో చిన్న తిరుపతి) కమిటీ వారికి శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయం సేవలు అమోఘం అని కొనియాడారు. మా సేవలను గుర్తుంచి భద్రాచల ఆహ్వానం అందడం మా అదృష్టం అని దేవాలయం కమిటీ వారు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వడ్లకొండ శ్రీధర్, వైస్ చైర్మన్ చింత నాగేందర్, ప్రధాన కార్యదర్శి చింత రాజు, ప్రధానర్చకులు ఆచ్చి లక్ష్మీనర్సింహా ఆచార్య పాల్గొన్నారు.

## రాష్ట్ర యువజన ఉత్సవాలలో దేశబోయిని నర్సింహులుకు సన్మానం




**హైదరాబాద్,**
రాష్ట్ర యువజన ఉత్సవాలు ముగింపు ఉత్సవాలు హైదరాబాదులో గజ్వేల్ కు చెందిన రెండు దశాబ్దాల ప్రజాసేవకుడు జాతీయ యువజన అవార్డు గ్రహీత సిద్దిపేట జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులును యువజన సర్వీసులు మరియు టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీమతి స్మిత సబర్వాల్, ఐ.ఏ.ఎస్ యువజన సర్వీసుల శాఖ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు వీరి సేవలను కొనియాడుతూ జ్ఞాపికతో సత్కరించారు.

## బుట్టాయిగూడెం గ్రామంలో ఉన్న గ్రంధాలయ సంస్థ బిల్డింగ్ లో లైబ్రరీ మెటీరియల్ కావాలి

**- కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ ఇంచార్జి జాడి రాంబాబు**



**కన్నాయిగూడెం జనవరి8**
ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో బుట్టాయిగూడెం గ్రామంలో ఉన్నటువంటి గ్రంధాలయ సంస్థ బిల్డింగ్ లో లైబ్రరీ మెటీరియల్ కావాలని ములుగు జిల్లా గ్రంధాలయల సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ ని కలిసి కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ ఇంచార్జి జాడి రాంబాబు వినతిపత్రం అందజేశారు దీనికి కాను జిల్లా గ్రంధాలయల చైర్మన్ రవి చందర్ స్పందించి తప్పకుండా మంత్రివర్యులు సీతక్క దృష్టికి తీసుకువెళ్లి బుట్టాయిగూడెంలో ఉన్నటువంటి గ్రంధాలయ బిల్డింగ్ దానికి కావలిసిన లైబ్రరీ మెటీరియల్ ఏర్పాటు చేసి దానికి ఇంచార్జిని నియమిద్దాం అని పూర్తి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ,ఇస్సార్ ఖాన్,యూత్ కాంగ్రేస్ నియోజకవర్గ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి,కన్నాయిగూడెం మండలం కాంగ్రేస్ సీనియర్ నాయకులు కావిరి రాంబాబు,కంచె రమేష్ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు..

## తలకొండపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ సీజన్ 3



**కల్వకుర్తి:** తలకొండపల్లి మండల కేంద్రంలో తలకొండపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ సీజన్ 3 ప్రారంభించిన కల్వకుర్తి కసిరెడ్డి నారాయణరెడ్డి గారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ క్రీడాకారుల గురించి ఆటలు ఆడటం వల్ల శారీరకంగా మానసికంగా శారీరకంగా ఆరోగ్యవికాసం పొందుతారని తెలిపారు అదేవిధంగా యుక్త వయసులో ఉన్నటువంటి యువకులు అభివృద్ధి వైపు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని దురు వ్యసనాలకు మారకద్రవ్యాలకు గంజాయి ధూమపానము మధ్యపానమువంటి వాటికిలోను కాకూడదని క్రీడలలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి గ్రామీణ ప్రాంతాల నుండి జాతీయ అంతర్జాతీయ స్థాయి వరకు తన ప్రతిభను కనపరచాలనివిశదీకరించా రు ఈ క్రికెట్ టోర్నమెంట్ కు సహకరించినటువంటి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి గారిని మరియు శతాబ్ది టౌన్ షిప్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి గారిని ఇతర సహకరించినటువంటి ఆమనగల్ మార్కెట్ చైర్మన్ యాట గీత నరసింహ మరియు పీసీసీ సభ్యులు ఆయిల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి గారు ఏఎంసీ డైరెక్టర్ అంజయ్య గుప్తా డిసిసి ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్ ఆమనగల్ మార్కెట్ డైరెక్టర్ అజీమ్ మాజీఅధ్యక్షులు గుజుల మహేష్ వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ తాలూకా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నరేష్ మండల సీనియర్ నాయకులు డేవిడ్ మాజీ ఎంపిటిసి రాములు మాజీ ఎంపిటిసి పెంటయ్య మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు తలకొండపల్లి టౌన్ అధ్యక్షులు రమేష్ సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి అంజయ్య రమేష్ గోపల రమేష్ యాదయ్య మరియు ఆర్గనైజర్స్ జూలపల్లి శ్రీను నరేష్ సందీప్ ఆదర్శ్ గణేష్ ఇతర క్రీడాకారులు పాల్గొనడం జరిగింది

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



**కల్వకుర్తి:**కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు పెరుమాళ్ళ సురేష్ గారు తలకొండపల్లి మండల పర్యటనలో భాగంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యాశాఖ మంత్రిగా ఎన్నికై మంత్రివర్గంలో చోటు దక్కాలని క్యాబినెట్ హోదా పొందాలని ఆశిస్తూ ప్రజా పాలనలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి సొంతం మండలానికి అధికనిధులు తీసుకొచ్చి మండల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయాలని కోరడం జరిగింది.

## విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి



**ఇబ్రహీంపట్నం** :09.01.2025 తేదీన మంతన్ గౌరెల్లి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి సుల్తాన్పూర్ ఫీడర్ మీద చెట్ల కొమ్మలు తొలగించుట మరియు విద్యుత్ మరమత్తులు ఉండటం వలన 10:00%ూహీ శీ 04:00్రావీ% వరకు మంతన్ గోరెల్లి గ్రామా పరిదిలో ఉన్న వ్యవసాయ పోలాలకు మరియు మంచాల్ మండలం శ్రీమంతంగూడ లో వ్యవసాయ పోలాలకు విద్యుత్ అంతరాయము ఉండును. కాబట్టి విద్యుత్ వినియోగదారులు, రైతులు గమనించి సహకరించగలరని మనవి.

## ఇ సీ శేఖర్ గౌడ్ మామ కి శివ ( అప్ప ) శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం :** నూతన ఆంగ్ల సంవత్సరాని పురస్కరిం చుకుని తెలం గాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శివ (అప్ప) తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకుడు శేఖర్ గౌడ్ మామ మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి నూతన ఆంగ్ల సంవ త్సరం శుభాకాంక్షలు తెలియజేశారు

## కోర్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అధికారులు

**చేర్యాల,జనవరి 8 :** సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలో త్వరలో ప్రారంభం కాబోతున్న కోర్టు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా జడ్జి అనురాధ మరియు కలెక్టర్ మనుచౌదరి.ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ కోర్టు కి అవసరమైన సామాగ్రి అంత సమకూరింది త్వరలోనే కోర్టు నీ చేర్యాల ప్రాంతంలో ప్రారంభిస్తామని తెలిపారు.అదే విధంగా చేర్యాల ప్రాంత కోర్టు కేసులు అన్ని ఇక్కడికే బదిలీ చేయబడతాయని,ఇకముందు జరిగే కేసులు అన్ని ఇక్కడే పరిష్కరించబడతాయి అని తెలిపారు.చేర్యాల ప్రాంత ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు స్థానిక సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం

**సిద్దిపేట, జనవరి 8:** సిద్దిపేట రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా తిరుమల్ రెడ్డి, నాగరాజు రెడ్డిలు ఎన్నిక కావడం అభినందనీయమని సిద్దిపేట పాత బస్టాండ్ మిత్రబృందం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లా కేంద్రంలో వారిని శాలువాతో సత్కరించి అభినంది ంచారు. వారు ఇలాగే మరిన్ని ఉన్నత పదవులు పొందాలని మిత్ర బృందం సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు రవీందర్, కుమార్, శ్రీనివాస్ గౌడ్, రాజబాబు, వెంకట్, నరేశ్, కిరణ్, శ్రీనివాస్, సంతోశ్, సుమన్, శ్రీకాంత్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎం కప్ 2024 స్టేట్ లెవెల్ విజేత ఎడవెల్లి నరేందర్ అభినందనలు తెలిపిన మండల ఎంఈఓ మాగీ గురవయ్య



**చిలుకూరు : జనవరి 8,** చిలుకూరు మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి ఎడవెల్లి నరేందర్ వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ లో విజేతగా నిలిచారు.తెలంగాణ సీఎం కప్ 2024 ఇటీవల గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరిగినటువంటి తెలంగాణ సీఎం కప్ 20 24 స్టేట్ లెవెల్ కాంపిటీషన్స్ నందు మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాల కు చెందిన ఎడవెల్లి నరేందర్ వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ 100 మీటర్లు నందు తృతీయ స్థానాన్ని సంపాదించి చిలుకూరు మండలం నుంచి విజేతగా నిలిచాడు నరేందర్ ని ఈ సందర్భంగా చిలుకూరు మండల విద్యాశాఖ అధికారి అయినటువంటి మాగి గురువయ్య గారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి,ఏటీపీ గోపాలకృష్ణ మరియు పిఈటిలు మట్టయ్య, రాజ్ కుమార్ లు పాల్గొనడం జరిగింది.

## జాతీయ అవార్డు గ్రహీత గుర్లె శ్రీనివాసును సన్మానించిన ఆర్ఎస్పి. ప్రవీణ్ కుమార్



**చింతల మానేపల్లి :జనవరి 08,**
:కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండలం డబ్బా బారెగూడ గ్రామంలో జ్యోతిబా పూలే జాతీయ అవార్డు గ్రహీత గుర్లె శ్రీనివాస్ ను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. డబ్బా బారెగూడ గ్రామానికి చెందిన గుర్లె శ్రీనివాస్ శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపు పొంది, 2025 సంవత్సరానికి గానుఈ నెల5న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 7వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్ లో జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మరియు మేజిస్ట్రేట్ జస్టిస్ ఈశ్వరయ్యలు గుర్లె శ్రీనివాస్ కు మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ అవార్డును అందించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్లే శ్రీనివాస్ ఇంటికి వచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.సకల సమాజం కోసం తనకు తోచిన సహాయాన్ని సొసైటి ద్వారా అందిస్తూన్నారని,
రాబోయే రోజుల్లో గొప్ప సొసైటిగా మారాలని విద్య వైద్య రంగాల్లో ఉపాధి రంగాల్లో పేద విద్యార్థుల అందరికి గొప్పగా సేవలు అందించాలని,యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ ను ఈ సందర్భంగా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అభినందించారు.ఈ కార్యక్రమంలో మాలి సంఘం మండల అధ్యక్షుడు నీకోడే బాపురావు యూ త్ సభ్యులు సాయి కిరణ్, విలాస్ గణపతి మాలి సంఘం నాయకులు,బిఆర్ఎస్ నాయకులు రా జ్ కుమార్, రాంప్రసాద్ గ్రామస్థులు లింగయ్య, సర్ను, వసంత,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరది పైపులు లైన్ లికేజిల తో ఇబ్బందులు పడుతున్న నారాయణ పూర్ గ్రామస్తులు

**పట్టించుకోని అధికారులు, సిబ్బంది**



**రెబ్బేన :జనవరి 08,**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బేన మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గత సంవత్సరాలనుండి పైపులు లికేజి ఉన్నాయని గ్రామస్తులు అధికారులకు, సిబ్బందికి చెప్పిన పట్టించుకోవడం లేదనిపైపు లికేజి లవల్లరోడ్లు బురదమైమయి తున్నాయని, ఇండ్లలో నీళ్ల చేరి బురద అవుతున్నామని గ్రామస్తులు ఇబ్బందులకు గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామ కార్యదర్శి సమయపాలన పాటించకుండా సరిగా విధులకు రావడం లేదని, సమస్యలపై అడిగిన దురుసుగా ప్రవర్తిస్తున్నారని, వాపోతున్నారు. కార్యదర్శిని వి చరవాణి ద్వారా వివరణ కోసం సప్రదించగా అందుబాటులో లేరు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పైపు లికేజీలు మరమ్మత్తులు చేయించ గలరనిగ్రామస్తులు వేడుకొంటున్నారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై దాడి



**ఓదెల : జనవరి 8**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై నాంపల్లి పార్టీ ఆఫీస్ పై కాంగ్రెస్ కార్యకర్తలు కర్రలతో, కత్తులతో, కోడిగుడ్ల తో,కార్యకర్తలపై, దాడులు చేయడానికి ఖం డిస్తూ,ఈ సందర్భంగా, ఓదెల మండలంలోని బిజెపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ఆదిరెడ్డి, పృధ్వీరాజ్, చర్లపల్లి రాజు, అనిల్ రావు, వీరస్వామి, సత్యనారాయణ, బిక్షపతి, రాకేష్, అనిల్,వినీత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## దర్గా షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**హనుమకొండ జిల్లా : ఆత్మకూర్. జనవరి 8 :**
బుధవారం నడికూడ మండలం ముస్త్యాల పల్లి గ్రామంలో ఊర్సు షరీఫ్ హజ్రత్ సయ్యద్ మదార్ షావలి రైమతుల్లా అలైహి దర్గా షరీఫ్ ఉత్సవాల్లో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం దర్గా నిర్వాహకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అంతక ముందు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేస్తామని,వసతి గృహాల షెడ్డు ఏర్పాటుకు చేయాటకు సహకరిస్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మత సామరస్యాన్ని కాపాడుతూ అందరికీ సమాన న్యాయం అందేలా చూస్తుందని అన్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

# వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్

**నర్సంపేట :జనవరి 8,**
ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు సత్వరమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా నర్సంపేట ఏసిపి కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం తనిఖీ చేసారు. తనిఖీ భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ఏసిపి కార్యాలయమునకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి ఆధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీసారు. గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ ఏసిపి కిరణ్ కుమార్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, పెండింగ్‌లో వున్న ఎస్టీ, ఎస్సీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులతో పరిశీలించడంతో పాటు మావోయిస్టు ప్రాబల్యంపై



పోలీస్ కమిషనర్ ఆరా తీసారు. ఈ సందర్భంగా నర్సంపేట డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, ప్రతి పోలీస్ స్టేషన్‌తో పాటు, బ్యాంకులు, ఇతర ప్రధాన కూడళ్ళల్లో సిసి కెమెరాలు ఏర్పాటు అధికారులు చొరవ చూపించాలని, నేరాల కట్టడి కోసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, సమాజంలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, ఓపిక, సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులతో కల్సి ఏసీపీ కార్యాలయము ప్రాంగాణంలో మొక్కలను నాటారు. ఈ తనిఖీలో ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్,. ఏ.ఎస్పీ మానాన్ భట్, ఏసిపి కిరణ్ కుమార్, నర్సంపేట డివిజనల్ పోలీస్ అధికారులు, ఇన్స్‌స్పెక్టర్ జి. రమణ మూర్తి, దుగ్గొండి, నెక్కొండ రూరల్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు సాయి రమణ, చంద్రమోహన్, ఎస్.ఐ లు అరుణ్ కుమార్, రవి, మహేందర్, గోవర్ధన్, రాజేష్ రెడ్డి, రఘుపతితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనాదికాలంగా ఎస్సీ మాదిగల స్మశాన వాటిక ఇప్పుడు కబ్జా కోరల్లో చిక్కింది

**ఇదేమిటనీ అడిగిన మాదిగలపై అక్రమ కేసులు**



**అనంతగిరి:జనవరి 08 :**
అనంతగిరి మండలం పాలవరం గ్రామం లో సర్వేనెంబర్ గల 233 ప్రభుత్వ భూమి ఎస్సీ మాదిగల స్మశాన వాటిక 86 సంవత్సరాలుగా తాతల ముత్తాతలు నుండి అనాది కాలంగా కొనసాగుతూ వచ్చింది. దహన సంస్కారాలు తీసుకపోయే మార్గం మధ్యలో వ్యవసాయానికి పోయే బీ కాలువ అడ్డుగా ఉండటం వలన ఆ కాలువ లో శవాలు కూడా అందులో పడ్డ దాఖలాలు కూడా ఉన్నాయి. ఇలా ఇబ్బందికరంగా ఉన్నాయని పెద్ద మనుషుల సమక్షంలో మరో చోటుకి అందరూ తీసుకుపోయే దాంట్లోకి మార్చారు. ఇప్పుడు అదే అదునుగా తీసుకొని కొంతమంది ఎవరు అడిగేవాడు లేడు అనే ధీమాతో రాజకీయ పలుకుబడితో అక్రమ తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేస్తున్నారు.అడిగిన ఎస్సీ మాదిగలపై అక్రమ కేసులు పెడుతున్నారు.
ఇది ఇలా ఉంది అని అధికారుల దృష్టికి తీసు కెళ్లగా అధికారులు వచ్చి 233 సర్వేగల ప్రభుత్వ భూమి మాదిగల స్మశాన వాటికను సర్వే చేసి పంచనామం చేశారు. గెట్టు రాళ్లు బాది వెళ్లిపోయారు. మరలా గెట్టు రాళ్లు ఊడపీకి కొం త మంది కబ్జా చేస్తున్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సీ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై, డ్రైవర్లకు,రోడ్డు సేఫ్టీపై, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహ సదస్సు

**పెంచికల్ పేట్ ఎస్సై కొమరయ్య ఆధ్వర్యంలో**





**పెంచికల్ పేట్ :జనవరి 08 :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంపెంచికల్ పేట్ మండలకేంద్రంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా పెంచికల్పేట్ ఎస్సై కొమరయ్య ఆధ్వర్యంలో కే జి బి వి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోడ్డు సేఫ్టీపై, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.అనంతరం పెంచికల్పేట్ ఎస్సై కొమరయ్య మాట్లాడుతూ.వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ రోడ్ సేఫ్టీ పాటించేలా చూడాల్సిన బాధ్యత ఉందని, అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని తల్లితండ్రులకు తెలపాలని,ఎస్సై కొమరయ్య విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపిం చడం జరిగింది. విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ రూల్స్ పై, రోడ్ సేఫ్టీ లపై అవగాహనా ఉండాలని, తల్లితండ్రులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధిత పత్రాలన్నీ ఉంచుకోవాలని సూచించాలని తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

**తెలంగాణ పంచాయత్ సెక్రెటరీ ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు కృష్ణంరాజు**



**చెన్నారావుపేట:8 జనవరి** వరంగల్ జిల్లా,చెన్నా రావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామపం చాయ తీలో విధులు నిర్వహిస్తున్న పంచా యత్ కార్యదర్శి కృష్ణంరాజు తెలం గాణ పంచాయతీ సెక్రెటరీ ఫోరం వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నిక య్యా రు.మంగళవారం వరంగల్ జిల్లాలోని గ్రీన్ స్వేచ్ఛ ఫామ్ జాన్లో జరిగిన సమావేశంలో తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫోరం వరంగల్ జిల్లాపంచాయతీ కార్యదర్శుల నూతన కమిటీ ఎన్నికల్లో కృష్ణంరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.టిపిఎస్ఎఫ్ నూతన కార్యవర్గంలో వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా సీనియర్ కార్యదర్శి రామారావు, వైస్ ప్రెసిడెంట్ వికాస్, జాయింట్ సెక్రెటరీ రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వీరన్న, జనరల్ సెక్రెటరీ బూర్ల మధు, రమ్య, శారద, నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.టిపిఎస్ఎఫ్ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షులు కృష్ణంరాజు మాటా డుతూ:పంచాయితీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని, ప్రతి పంచాయతీ కార్యదర్శికి తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫోరం అండగా ఉంటుందని తెలిపారు.

## పురుగుల మందు తాగి కారం సంతోష్ అనే వ్యక్తి మృతి



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 08,**
సిర్పూర్(టి) మండలం శివపూర్ గ్రామానికి చెందిన కారం సంతోష్ అనే వ్యక్తి మంగళవారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్య కు పాల్పడినట్లు వారి కుటుంబ సభ్యులు ఫిర్యా దు చేసారు. జిల్లా కొ-ఆపరేటిట్ బ్యాంక్ (సిరూ ఽర్ (టి) శాఖ) వారు లోన్ డబ్బుల కట్టలేదని మంగళవారం రోజున బెదిరింపులకు గురిచేసారని మనస్తాపం చెంది పురుగుల మందుతాగి సం తోష్ ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదును స్వీకరించిన సిరూ ఽర్ టి ఎస్ ఐ కమలాకర్ బ్యాంక్ మేనేజర్ తో పాటు సిబ్బంది పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## రూ.లక్ష యాభై వేలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన గుర్రంపోడు ఎస్సై మదు ఆ మరుసటి రోజే కెమెరాల ఆధారంగా లక్ష పది వేల ఫోన్ పట్టివేత



**గుర్రంపోడు : జనవరి 8:**
:నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో సోమవారం పోలీసులు లక్ష యాభై వేల రూపాయలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దేవరకొండ అదనపు ఎస్పీ మౌనిక నాయక్ తో ప్రారంభించారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన 24 గంటలు గడవకముందే లక్ష పదివేల రూపాయలు సెల్ ఫోన్ ని ఓ యువకుడు పోగొట్టుకోగా సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి బాధితుడికి సెల్ ఫోన్ ని అందించారు.వివరాల్లోకి వెళ్తే నల్గొండకు చెందిన పురుషోత్తం మంగళవారం సాయంత్రం గుర్రంపోడు సెంటర్ లో తన సెల్ ఫోన్ ని ఓ దుకాణం వద్ద పోగొట్టుకున్నాడు.వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా విచారణ చేపట్టిన ఎస్సై పసుపులేటి మదు సీసీ కెమెరాల ఆధారంగా 2గంటల్లోనే సెల్ ఫోన్ దొరికిన వ్యక్తిని గుర్తించి అతని నుండి బాధితుడికి అప్పగించారు. దీంతో పోగొట్టుకున్న ఫోన్ దొరకడంతో బాధితుడు పురుషోత్తం ఆనందం వ్యక్తం చేస్తూ ఎస్సై మదు, పోలీసు సిబ్బంది కిరణ్, సైదులుకి కృతజ్ఞతలు తెలిపాడు.ఎస్సై మదు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకి దాతలు ముందుకు రావాలని, ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు.

## టీఎస్ ఆర్టీసీ మధిర డిపోలో మెగా రక్తదాన శిబిరం





**మధిర : జనవరి 8, :**జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా టీజీఎస్ఆర్టిసి మధిర డిపో మేనేజర్ డి శంకర్ ఆధ్వర్యంలో మేఘ రక్తదాన శిబిరం బుధవారం ఏర్పాటు చేయడమైనది. ఈ రక్తదాన శిబిరానికి పలు స్వచ్ఛంద సంస్థల దాతలు అదేవిధంగా మాటూరు స్కూల్ ఉపాధ్యాయులు, శ్రీనిధి డిగ్రీ కళాశాల విద్యార్థులు, సోషల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బంది, తదితరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మధిర డిపో మెకానికల్ ఇన్చార్జి జీవి రావు, ట్రాఫిక్ ఇంచార్జి జి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీకి రిజర్వేషన్ కేటాయించాలి సామాజిక కార్యకర్త బొజ్జ పవన్



**(గరిడేపల్లి జనవరి 08**
:గరిడేపల్లి గ్రామానికి చెందిన విద్యవంతులు సామాజిక కార్యకర్త బొజ్జ పవన్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరములు దాటిన తర్వాత కూడా గరిడేపల్లి మండల కేంద్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు కూడా ఇంతవరకు స్థానిక సంస్థల గరిడేపల్లి సర్పంచ్ రిజర్వేషన్ షెడ్యూల్డ్ క్యాస్ట్ కి కేటాయిం చకపోవడం చాలా బాధాక రమని,సూర్యాపేట జిల్లాలోనే మేజర్ గ్రామ పంచాయతీ గరిడేపల్లిలో ఇంతవరకు కూడా గరిడేపల్లి గ్రామానికి సర్పంచ్ గా ఎస్సి రిజర్వేషన్ రాలేదని , గరిడేపల్లి గ్రామంలో ఎస్సీ కి చెందినవారు వెయ్యి మంది జనాభా కలిగి 650 కి పైగా ఓటర్లు ఉన్నారని,రేపు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అయినా సరే సర్పంచ్ రిజర్వేషన్ గరిడేపల్లి గ్రామపంచాయతీకి ఎస్సికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విద్యార్థులు ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి

-వరంగల్ జిల్లా బాలిక విద్యాభివృద్ధి అధికారి ఫ్లోరెన్స్



**చెన్నారావుపేట: 8 జనవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో వరంగల్ జిల్లా జెండర్ మరియు ఈక్విటీ కోఆర్డినేటర్ కొల్లూరు ఫ్లోరెన్స్ పాఠశాల పదో తరగతి విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ:పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడిని పక్కన పెట్టి ప్రశాంతమైన వాతావరణంలో తగు జాగ్రత్తలు తీసుకుని పరీక్షలు వ్రాస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చున్నారు.పాఠశాల పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని ఫలితాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని, విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులకు, కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి ఉన్నతమైన పేరు తీసుకొచ్చే విధంగా పదవతరగతి పరీక్షలు వ్రాయడానికి సిద్ధం కావాలన్నారు. విద్యార్థి స్థాయి నుంచే ఎంచుకున్న రంగంలో విజయం సాధించేవరకు కృషి, పట్టుదలతో ముందుకు సాగాల న్నారు.దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపొందుతుందని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, దేశం, సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని అన్నారు. విద్యార్థులు లక్ష్యం ఏర్పరు చుకొని ఆ దిశగా ప్రయత్నాలు సాగించాలని ఉపాధ్యాయులు వారికి పూర్తి సహకారం అందించాలని అన్నారు. ర్యాంకులు, మార్కులు కొలమానం కాకుండా సబ్జెక్టుల వారిగా విద్యార్థులు విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు.ప్రత్యేక తరగతులకు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కావాలన్నారు.ఉపాధ్యాయులు నెల వారి పరీక్షలు నిర్వహించడం, సబ్జెక్టుల వారిగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం చేయాలన్నారు. పదవతరగతి విధ్యార్థులను పలు సామర్థ్యాలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రస్తుతం అంటు రోగాలు ప్రబలుతున్నందున విద్యార్థులు ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రధానోపాధ్యాయులు తేజావత్ జయ మాట్లాడుతూ:ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అకడమిక్ పరంగానే కాకుండా వివిధ రకాల సహపాఠ్య కార్యక్రమాలలో రాష్ట్రంలోనే ఉత్తమ పాఠశాలగా గుర్తించబడినదని, ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ చూపుతున్నారని, విద్యార్థులను ఇప్పటినుండే పదో తరగతి పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం పట్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి : పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**హనుమకొండ జిల్లా : ఆత్మకూర్,జనవరి 08,** :నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి ఆధ్వర్యంలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో తెలంగాణ గంజాయి మరియు మత్తు పదార్థాల నియంత్రణ పై బొల్లికుంట లోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం, సరఫరా, అక్రమ రవాణా, విక్రయం నివారణకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుంది అని అన్నారు.ఈ చర్యల యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడం, నేర ప్రవర్తనలను అరికట్టడం, యువతను మత్తు పదార్థాల వలన కలిగే ప్రమాదాల నుంచి కాపాడాలని,గంజాయి,నార్కొటిక్ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, వినియోగంపై నిఘా ఉంచి సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు.యువత గుట్కా,మత్తు పదార్థాలకు అలవాటు పడితే ప్రమాదకరమైన రోగాల బారిన పడితే ప్రాణాలకే ప్రమాదమని,తద్వారా కుటుంబాలు రోడ్డు బారిన పడతాయని అన్నారు

## ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**హనుమకొండ జిల్లా : ఆత్మకూర్ : జనవరి 8,** :బుధవారం గ్రేటర్ వరంగల్ 17 వ డివిజన్ బొల్లికుంటలోని జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాల నందు అదనపు గదులను వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి లు కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన చేయిస్తున్నారని, దానికి తోడు రుచికరమైన మధ్యాహ్న భోజనం, అల్పా హారం, ఉచితదుస్తులు, పుస్తకాలు, తదితర వసతులు కల్పిస్తున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యనందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న సద్గురు సేవ సంస్థ సభ్యులని ఎమ్మెల్యే అభినందించారు.అన్ని కులాల పేద విద్యార్థులకు మెరుగైన వైద్య కల్పనే లక్ష్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కలిగిస్తుందన్నారు.పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని,పాఠశాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదని,బిఆర్ఎస్ నాయకులు కావాలనే గురుకుల పాఠశాలపై విమర్శలు చేస్తున్నారని తెలిపారు.

## విశ్రాంత ఉపాధ్యాయుని కుటుంబాన్ని పరామర్శించిన వెలగపూరి కరుణాకర్ రావు



**గుర్రంపోడు : జనవరి 8,** గుర్రంపోడు మండలం గ్రామపంచాయతీ పరిధి వద్దిరెడ్డిగూడెంలో గ్రామ వాస్తవ్యు లుగుర్రంపోడు మండల సీనియర్ పాత్రికేయులు (ఈనాడు) వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తండ్రి, విశ్రాంత ఉపాధ్యాయుడు వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి, నిన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది, బుధవారం వారి నివాసంలో పార్థీవ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించిన కర్ణాకర్ రావు మాట్లాడుతూ ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పి, ఎన్నో కుటుంబాలకు వెలుగునిచ్చిన విశ్రాంత ఉపాధ్యాయుడు వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి మరణించటం బాధాకరమని అన్నారు. వారి మృతి పట్ల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుని మృతి పట్ల ఏఐసిటియు సంతాపం



**నర్సంపేట: జనవరి 8,** నర్సంపేట మున్సిపాలిటీ కార్మికుడు చింత శ్రీనివాస్ అకాల మరణం పట్ల అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం%ళ% ఏ.ఐ.సి.టి. యురాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎమ్ డి మా షూక్ సంతాపం తెలిపారు . బుధవారం నర్సంపేట లో అ నా రో గ్య ం తో మృతిచెందగా ఆయన పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింత శ్రీనివాస్ మృతి కార్మిక రంగానికి తీరని లోటు అన్నారు .వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు .ఆయనతోపాటు మున్సిపల్ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## వన్ నేషన్- వన్ ఐడీ" ఆధార్ కార్డ్ తరహాలో విద్యార్థులకు అపార్ కార్డు

**వరంగల్ జిల్లా జెండర్ మరియు ఈక్విటీ కోఆర్డినేటర్ కొల్లూరు ఫ్లోరెన్స్**




**చెన్నారావుపేట:8 జనవరి** దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఆధార్ తరహాలో అపార్(ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) గుర్తింపు కార్డు అందుబాటులోకి రానుందని వరంగల్ జిల్లా జెండర్ మరియు ఈక్విటీ కోఆర్డినేటర్ కొల్లూరు ఫ్లోరెన్స్ తెలిపారు.'వన్ నేషన్- వన్ ఐడీ' పేరుతో ఈ కార్డులు దేశవ్యాప్తంగా విద్యార్థులకు ఇచ్చేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోందని తెలిపారు. ఆధార్‌తో అనుసంధానం చేసిన ఈ ప్రత్యేక సంఖ్యను నమోదుచేస్తే చాలు..విద్యార్థి కుటుంబ వివరాలు, మార్కుల సర్టిఫికేట్లు తదితర వివరాలన్నీతెలుసుకోవచ్చని,ప్రవేశ పరీక్షల దరఖాస్తుల్లోనూ ఈ సంఖ్యను నమోదుచేస్తే సరిపోతుందన్నారు.అపార్ కార్డుతో దేశంలో కేజీ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థుల సమగ్ర వివరాలు ఒకే దగ్గర పొందుపరిచి ఉంటాయన్నారు.విద్యార్థి ఎల్‌కేజీలో చేరినప్పటి నుంచి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు అన్ని వివరాలు ఇందులో ఉండనున్నాయన్నారు.ఈ కొత్త కార్డును ఆధార్ సంఖ్యతోపాటు 'అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ (ఏబీసీ)' అనే ఎడ్యులాకర్‌కు అనుసంధానించడం జరుగుతుందని, ఈ అపార్ నెంబర్‌నే విద్యార్థి జీవితకాల ఐడీగా పరిగణించనున్నారని తెలిపారు. దీంట్లో విద్యార్థి అకడమిక్ జర్నీ, విద్యా ప్రయాణం, విజయాలు అన్నింటిని పొందుపరచనున్నామన్నారు.

## గుర్రంపోడు మండల పలు గ్రామాలలో వీధులైట్ల కోసం ఎదురుచూస్తున్న గ్రామస్తులు పట్టించుకోని అధికారులు



**గుర్రంపోడు : జనవరి 8: :** గుర్రంపోడ్ మండల పలు గ్రామాలలో వీధిలైట్ల మరియు డ్రైనేజీల సమస్యలు ఉందని ఎంపీడీవో నీ కొన్ని రోజుల నుంచి నిర్లక్ష్యం చేస్తున్నారు. ఎన్ని రోజులు ఆఫీసు చుట్టూ తిరిగిన లాభం లేదని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మహేష్ మహారాజ్ అన్నారు. తక్షణమే ఈ వీధిలైట్ల డ్రైనేజీల సమస్యని అన్ని గ్రామాలలో పరిష్కరి ంచాలని గుర్రంపోడ్ ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మహేష్ మహారాజ్ కోరడం జరిగింది.

## మద్నూర్ లో తూకంలో మోసం చేస్తున్నారని

**తహశీల్దారు కు బీజేపీ నాయకుల వినతి**



**మద్నూర్: జనవరి 08** కామారెడ్డి జిల్లా మద్నూర్ మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేసిన సోయా కొనుగోలు కేంద్రంలో తూకంలో మోసం చేస్తున్నారని, క్వింటాలుకు రూ.40 అధనంగా వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు ఆరోపించారు. కొనుగోలు కేంద్రంలో మోసాలకు పాల్పడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బుధవారం రోజున తహశీల్దార్ ముజీబ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ మండల బీజేపీ అధ్యక్షులు నాయకులు తెప్ప వార్ తుకారాం, రైతులు సునీల్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ కలిన

**జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**



**జుక్కల్: జనవరి 08** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ బుధవారం రోజున వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన విధానాల గురించి చర్చిం చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని దీపాదాస్ మున్షీ ఎమ్మెల్యే కు సూచించారు.

## ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకులపై మండిపడ్డ యువజన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఆసిఫ్



**చెన్నారావుపేట:8 జనవరి** హైందవ సంస్కృతి,భారతీయ సంస్కృతి గురించి బాగా గొప్పలు మాట్లాడే బీజేపీ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు రమేష్ బిధురి ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడిన మాటలపై చెన్నారావుపేట మండలం కాంగ్రెస్ యువ నాయకులు మహ్మద్ ఆసిఫ్ బిజెపి నాయకులపై మండిపడ్డారు. మహ్మద్ ఆసిఫ్ మాట్లాడుతూ:బీజేపీ నాయకులు ప్రియాంక గాంధీ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యల పై బీజేపీ నాయకత్వం క్షమాపణ చెప్పాలను, బీజేపీ కార్యకర్తలు గాంధీ భవన్ పై దాడిని చేయడానికి బిజెపి నాయకులే ప్రోత్సహిస్తున్నారని, దేశ సంస్కృతిని దిగజార్చే పరిస్థితి తెచ్చినందుకు బీజేపీ నాయకులు సిగ్గుపడాలని అన్నారు. రాజకీయ పార్టీల కార్యాలయం పై దాడులు చేయడం గాంధీ సిద్ధాంతాన్ని అనుసరిస్తున్న కాంగ్రెస్ పార్టీ సంస్కృతి కాదు.భౌతిక దాడులను కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఎప్పుడు ప్రోత్సహించదు. ప్రియాంక గాంధీకి వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జక్కిడి శివచరణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు.

## బీజేపీ, కాంగ్రెస్ మధ్య చీకటి సహకారం.. అశోక్ గెహ్లాట్‌పై కేజ్రీవాల్ ఫైర్



**ఢిల్లీ:**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రతిపక్ష ఇండియా బ్లాక్‌లో మిత్రపక్షాలుగా ఉన్న ఆమ్‌ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీ మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు కొనసాగుతున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రెండోసారి గెలిచినప్పటి నుంచి ఆప్ తీరు మారిందని ఆశోక్ గెహ్లాట్ ఆరోపించారు. ఆప్ మళ్లీ గెలిస్తే అపరాధికి ఆశ్రయం ఇచ్చినట్లు అవుతుందని, అందుకే ఢిల్లీలో తాము ఆప్‌కు ప్రత్యర్థులమని వ్యాఖ్యానించారు.అయితే అశోక్ గెహ్లాట్ వ్యాఖ్యలను ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ వెంటనే తిప్పికొట్టారు. గెహ్లాట్ వ్యాఖ్యలు కాంగ్రెస్, బీజేపీ మధ్య చీకటి సహకారాన్ని స్పష్టం చేస్తున్నాయని అన్నారు. అంతకుముందు అర్వింద్ కేజ్రీవాల్‌ను కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ జాతి వ్యతిరేకి అని వ్యాఖ్యానించడంతో రెండు పార్టీల మధ్య వివాదం మొదలైంది. అజయ్ మాకెన్ క్షమాపణ చెప్పకపోతే ఇండియా బ్లాక్ నుంచి కాంగ్రెస్ పార్టీని తొలగించాలని ఇతర పార్టీలను కోరతామని ఆప్ ప్రకటించింది.అంతేగాక కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో బీజేపీకి లబ్ధి చూకూరేలా వ్యవహరిస్తున్నదని ఆప్ ఆరోపించింది. ఈ విషయాన్ని మీడియా బుధవారం అశోక్ గెహ్లాట్ దగ్గర ప్రస్తావించగా ఆయన పైవిధంగా స్పందించారు. దాంతో వెంటనే కేజ్రీవాల్ రియాక్ట్ అయ్యారు. ఈ వివాదం ఇంకా ఎంతవరకు వెళ్తుందో వేచిచూడాలి.

# ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తో సన్మానించిన శ్రీ రాగా స్కూల్ యాజమాన్యం

**విద్యలో కార్పొరేట్ స్థాయిలో రాకెట్ ల దూసుకుపోతున్న శ్రీ రాగ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ) జనవరి 08** :కొత్తగూడెం పాల్వంచ జంట పట్టణాలను కలుపుతూ కార్పొరేషన్ గా చేయుటకు తెలంగాణా ప్రభుత్వం తో సంప్రదింపులు చేస్తూ కార్పొరేషన్ కు జి.ఓ రావడానికి ఎనలేని కృషిసల్పిన మన కొత్తగూడెం శాసన సభ్యులు శ్రీ కూనం నేని సాంబశివరావు ని క్యాంప్ ఆఫీస్ లో కలిసి వారిని శాలువా తో సన్మానించిన శ్రీ రాగా స్కూల్ కరస్పాండెంట్ మల్లారపు. వరప్రసాద్ మరియు డైరెక్టర్ మల్లారపు.కవిత.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనాడు మీరు వేసిన ఈ పునాది భవిష్యత్ తరాల వారి అభివృద్ధికి ఇది ఓ మార్గ దర్శకం గా,అన్ని రంగాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని ఎంఎల్ఏ ని కొనియాడుతూ వారినీ పుష్పగుచ్ఛం మరియు సాలువాతో ఘనంగా సన్మానిస్తూ ఈ నూతన సంవత్సరం లో కార్పొరేషన్ కొత్తగూడెం కు అన్నివర్గాల ప్రజలకు ప్రత్యేక బహుమతి అంటూ కరస్పాండెంట్ వర ప్రసాద్ ఎంఎల్ఏ కి,సాబీర్ పాషా కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపి అందరికీ స్వీట్లు తినిపించారు

# భవిష్యత్తు యువజన కాంగ్రెస్ నాయకులదే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య

**యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ కు అభినందనలు తెలిపిన నేతలు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 08** :కొత్తగూడెం గడిచిన పదేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ నాయకులు వెన్నెముకగా ఉండాలని భవిష్యత్తు యువజన కాంగ్రెస్ నాయకులదేనని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు.ఎమ్మెల్యే పాయం, నాయకులు బ్రహ్మయ్య ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 12 వ తేదీన పెద్దమ్మ తల్లి గుడి నుండి కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ వరకు చెప్పట్టనున్న విజయోత్సవ ర్యాలీలో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు.యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ తో పాటుగా గెలుపొందిన నాయకులను వారు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు బృందాలుగా ఏర్పడాలని కలసికట్టుగా ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఏలాంటి కేసులకు భయపడకుండా పార్టీకి అండగా నిలిచిన వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. ఇందులో భాగంగా యువజన కాంగ్రెస్ ఉన్నటువంటి పలువురు నాయకులను వారి పనితీరుతో పాటు టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక వడిదోడుకులకు గురై కేసులు నమోదు చేయబడిన వారిని అభినందించి తమ మద్దతు ఎప్పటికీ ఉంటుందని భరోసా కల్పించారు. త్వరలో యువజన కాంగ్రెస్ నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం చీకటి కార్తీక్ వెంట గులాం మతిన్ కుంచం వెంకటేష్, తాటి పవన్ రామూర్తి, స్థానిక నాయకులు మరియు తదితరులు ఉన్నారు

# కొత్తగూడెం క్లబ్ లో డాక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యం లో

**రాష్ట్రస్థాయి లో ఏర్పాటుచేసిన బాలత్సవ్ చిల్డ్రన్ కల్చరల్ సొసైటీ వారి "కథా కవితా కార్యశాల"పోటీల్లో శ్రీ రాగా విద్యార్థులు బెస్ట్ ప్రైజ్ గెలుపొందారు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 08** :కొత్తగూడెం అందుకు గాను మెమొన్టో లు సర్టిఫికేట్ లను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు లో ఎమ్మెల్యే చేతులమీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బహుమతి గెలుచుకున్న విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ వినయ్ కుమార్ మరియు రిషిత్ రాణా అనే విద్యార్థులు ఎమ్మెల్యే గురించి చెప్పిన కవితని విని సంతోషిస్తూ పిల్లలతో కొంత సేపు సరదాగా గడిపారు.ఈ కార్యక్రమం లో సాబీర్ పాషా , స్కూల్ యాజమాన్యం , ప్రైజ్ గెలుచుకున్న శ్రీ రాగా స్కూల్ విద్యార్థులు వినయ్ కుమార్ , రక్షిత , రిషిత్ రాణా , హేమంత్ నాయక్ , కార్తీక్ , రెశ్వంత్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వం పేదలను ఆదుకుంటుందిమార్కెట్ కమిటచైర్ పర్సన్ సబేరా బేగం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట/జనవరి** :8మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను. బుధవారం పంపిణీ చేసినట్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేర బేగం అన్నారు శ్రీలక్ష్మి మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమం తహసిల్దార్ రామచంద్రం ఆధ్వర్యంలో జరగడం పట్ల అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఉందని అన్నారు. జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండలానికి 1 కోటి 41 లక్షల రూపాయల చెక్కులను అందజేసి మొదటి స్థానంలో నిలవడం జరిగిందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకవైపు అభివృద్ధి చేస్తూనే మరోవైపు సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నారని అన్నారు రైతులకు రుణమాఫీ తో పాటు సన్నవడ్లకు 500 బోనస్ ను కూడా ఇవ్వడం జరిగిందన్నారు అంతే కాకుండా జనవరి 26 నుండి రైతు భరోసాను సంవత్సరానికి 12000 వేస్తూ భూమిలేని నిరుపేద కుటుంబాలకు కూడా సంవత్సరానికి 12 వేల రూపాయలు వేస్తామని అన్నారు దీనిని ఇందిరమ్మ భరోసాగా పిలవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాట రామ్ రెడ్డి సస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి పి ఎస్ ఎస్ సి చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి తిమ్మాపూర్ పిఎస్ఎస్సి వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి డైరెక్టర్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య నాయకులు ఎస్కే సాహెబ్ షేక్ గౌస్ మరియు శ్రీనివాసరెడ్డి గంట బుచ్చగౌడ్ చెన్ని బాబు బందారి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు గ్రామాల వారీగా ఎల్లారెడ్డిపేట 13. వెంకటాపూర్ 12 రాచర్ల తిమ్మాపూర్ 15 సింగారం 2 రాజన్నపేట 7 పోతిరెడ్డిపల్లి 2 పధిర 6 నారాయణపూర్ 13 కోరుట్ల పేట 5 రాచర్ల గుండారం 6 రాచర్ల గొల్లపల్లి 20 దుమాల 5 రాచర్ల బొప్పాపూర్ 16 బండలింగంపల్లి 8. అల్మాస్పూర్ 9 అక్కపల్లి 2 చెక్కులను పంపిణీ చేయనున్నారని అన్నారు మండలంలో 141 మంది లబ్ధిదారులకు ఈ చెక్కులను అందించామన్నారు తెలిపారు

# బిజెపి రాష్ట్ర కార్యాలయం పైన కాంగ్రెస్ మూకలు దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ చేతకాని తనానికి నిదర్శనం

**భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేష్**



**కోరుట్ల , జనవరి 08:** మంగళవారం హైదరాబాదులోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ మూకలు రాళ్లురువ్వడం చాలా హేయమైన చర్య అని భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ గారు అన్నారు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని మండిపడ్డారు కార్యాలయం పై దాడికి పాల్పడిన కాంగ్రెస్ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు ప్రజాస్వామ్య విలువలని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కి ఇలాంటి సిగ్గులేని దాడులకు పాల్పడటం సిగ్గుచేటు అన్నారు ఇలాంటి దాడులు పునరావృతం అయితే కాంగ్రెస్ పార్టీకి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు

# జాతీయ రహదారి భద్రత అవగాహన మరియు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన




**కోరుట్ల , జనవరి 08:** జాతీయ రహదారి భద్రత అవగాహన మరియు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కార్యక్రమం పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలో గల గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆహుతులను ఎంతగానో అలరించింది. ఇట్టి కార్యక్రమంలో ఎం.వి.ఐ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ రహదారి భద్రత గురించి అవగాహన కల్పిస్తూ సూచనలు మరియు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పాఠశాల యాజమాన్యం డిఈఓ మరియు ఎంఈఓ గార్ల సూచన మేరకు పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్ శ్రీ జైనపురం ప్రవీణ్ కుమార్ గారు పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు, ఇట్టి సదస్సుకు ముఖ్య అతిథులుగా సిఐ నిరంజన్ రెడ్డి గారు ఎస్సై శ్రీకాంత్ గారు మరియు ఎస్సై రామచంద్రం గారు పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు మరియు రహదారి భద్రత గురించి క్షుణ్ణంగా వివరించారు. అలాగే సైబర్ క్రైమ్ నేరాలను గురించి అవగాహన కల్పించారు. ఇట్టి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యానికి పోలీస్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీజైనాపురం ప్రవీణ్ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖ వారి సూచనల విద్యార్థులు పాటిస్తూ తమ తల్లిదండ్రులు పాటించేలా చేయాలని రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమం నిర్వహించడానికి సహకరించిన పోలీస్ శాఖ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సులో పాఠశాల డీన్ నరసింహరాజు ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకతీయ కాలువలో మహిళా మృతదేహం



**హుజూరాబాద్, జనవరి 8:**హుజూరాబాద్ పట్టణంలోని కాకతీయ కాలువలో గుర్తుతెలియని మృతదేహాన్ని బుధవారం రోజున కనుగొన్నారు. ఈ సందర్భంగా మహిళ వయసు దాదాపుగా 50 సంవత్సరాలు ఉంటుందని తెలిసిన వారు ఎవరైనా ఉంటే 8712670773, 8712574726 సంప్రదించండనీ హుజూరాబాద్ సిఐ తిరుమల్ గౌడ్ తెలిపారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాతృమూర్తికి శ్రద్ధాంజలి



**కోరుట్ల , జనవరి 08:**కోరుట్ల పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి గుడ్ల మనోహర్ మాతృ మూర్తి కీర్తిశేషులు గుడ్ల అన్నపూర్ణ గారి దశదినకర్మ ఈరోజు స్థానిక జి జి ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పద్మశాలి రాష్ట్ర, జిల్లా నాయకులు,పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ కార్యవర్గం, మిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# తెప్పోత్సవం మరియు వైకుంఠ ద్వార దర్శన మహోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు భాద్యతగా విధులు నిర్వర్తించాలి

**సెక్టార్ల వారీగా కేటాయించిన అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 08** :భద్రాచలం ఈ నెల 9,10వ తారీఖులలో జరగనున్న తెప్పోత్సవం మరియు వైకుంఠ ద్వారదర్శన ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ తెలిపారు భద్రాచలంలోని ఏఎస్పీ కార్యాలయం నందు గల కాన్ఫరెన్స్ హాలులో సెక్టార్ల వారీగా కేటాయించబడిన అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు చేయడం జరిగింది.అత్యంత వైభవంగా జరగనున్న తెప్పోత్సవం,ఉత్తర ద్వార దర్శన ప్రదేశాలలో విధులు నిర్వర్తించే అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.1300 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లు మరియు ట్రాఫిక్ రెగ్యులేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ రెండు రోజుల పాటు భద్రాచలం పట్టణంలో జరిగే ఉత్సవాలకు పోలీసు వారు సందర్భానుసారంగా విధించే ఆంక్షలకు ప్రజలు సహకరించాలని కోరారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రత సూచనల గురించి వివరించిన ఎండి ఫారూక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 08** :జగన్నాథపురంలోని జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ ఎండి.ఫారూఖ్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులకు రోడ్లపై ఎలా ప్రవర్తించాలో, పాఠశాలకు వెళ్లే సమయంలో రోడ్డు భద్రత గురించి సూచనలను అందిం చారు.మరియు రహదారి చిహ్నాల ప్రాముఖ్యతను తెలియజేయండి.రోడ్డు భద్రతా జాగ్రత్తల గురించి వివరించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.విద్యార్థులకు రోడ్లపై ఎలా ప్రవర్తించాలో, పాఠశాలకు వెళ్లే సమయంలో రోడ్డు భద్రత గురించి సూచనలను అందించారు.మరియు రహదారి చిహ్నాల ప్రాముఖ్యతను తెలియజేయండి.రోడ్డు భద్రతా జాగ్రత్తల గురించి వివరించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాలను కలిసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షులు చీకటి కార్తీక్

**కార్తీక్ ను అభినందించిన కొత్వాల**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 08** :ఇటీవల యూత్ కాంగ్రెస్ కు జరిగిన ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షునిగా విజయం సాధించిన చీకటి కార్తీక్ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహానికి వెళ్లిన కార్తీక్ కొత్వాల ను శాలువా తో సత్కరించారు.చీకటి కార్తీక్ నుఅభినందించిన కొత్వాలజిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత మొదటిసారి తన గృహానికి వచ్చి, తనను కలిసిన కార్తీక్ ను కొత్వాల అభినందించారు ఆయనతో పాటు నియోజకవర్గ స్థాయి, మండల, పట్టణ స్థాయిల్లో ఎన్నికైన నాయకులకు కొత్వాల శుభాకాంక్షలు తెలిపారు. ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, విజయం కోసం శ్రమించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో లిజిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గులాం మతిన్, కుంచం వెంకటేష్, తాటి పవన్, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతివర్ధన్, జక్కుల రాము, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
**స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్**





**ములుగు ప్రతినిధి జనవరి 08 :**రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్,విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచి ంచారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు.మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రేడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు.దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు.అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలుసిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు.

హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి. వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు.

ప్రధానమంత్రి పిఎం కుసుం పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టి జి రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 10 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా 140 ఎకరాలను గుర్తించి నివేదికలు అందజేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్న కొడుకే కాలయముడైన వేళ

## అల్లారు ముద్దుగా పెంచుకున్న కన్న కొడుకులే

**ఆస్తికోసం కన్న తండ్రి మెడ కోశారు**
**తాజాగా వెలుగులోకి వచ్చింది**
**ఈ ఘటన మొగుళ్లపల్లి మండలం**
**బంగ్లాపల్లి గ్రామంలో జరిగింది**



**మొగుళ్ల పల్లి జనవరి 08 :**స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం బంగ్లాపల్లి లో శాపరపు శ్రీనివాస్ నివాసం ఉంటున్నాడు... గత కొన్ని నెలలుగా భార్యతో, ముగ్గురు కొడుకులతో శ్రీనివాస్ కు ఆస్తి తగాదాలు మొదలయ్యాయి ఈ క్రమంలో బుధవారం భార్య,ముగ్గురు కొడుకులు శ్రీనివాస్ మెడ కోశారు..తీవ్ర రక్తపు స్రావం తో ఉన్న శ్రీనివాస్ ను చికిత్స నిమిత్తం చిట్యాల లోని ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు

# తండా విద్యార్థులకు బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలి

## యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు



**నెల్లికుదురు :** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం న్యూస్:-యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నెల్లికుదురు మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలు సంక్షేమ హాస్టల్ గురుకులాలు సర్వే నిర్వహించడం జరిగింది అని వీరబాబు మాట్లాడుతూ అన్నారు పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సరిపడా వాష్రూమ్స్ త్రాగునీరు తరగతి గదులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వీరబాబు ఆవేదన వ్యక్తం చేశారు నెల్లికుదురు మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి వివిధ తండాల నుంచి మండల కేంద్రానికి పాఠశాలకు రావడానికి విద్యార్థులకు రవాణా సౌకర్యం లేక తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని వీరబాబు అన్నారు వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు లేనియెడల పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని వీరబాబు అన్నారు విద్యార్థులకు కనీసం గ్రామాల నుంచి తండాల నుంచి వచ్చే విద్యార్థులకు సైకిల్ పంపిణీలు బస్సు సౌకర్యం కానీ సైకిల పంపిణీ కాని చేయకపోవడం వల్ల పేద బడుగు బలహీన విద్యార్థులు విద్యకు దూరము అయ్యే అవకాశం ఉందని వీరబాబు ఆవేదన వ్యక్తం చేశారు సైకిల్ పంపిణీ చేయకపోతే ధర్నా నిర్వహిస్తామని వీరబాబు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ మండల నాయకులు సరిత లహరి ఉమా ప్రియాంక నీలిమ ప్రవళిక సందీప్ శీను మోహన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి .ఎస్.**




**ములుగు ప్రతినిధి జనవరి 08 :**బుదవారం కలెక్టరేట్ కార్యాలయంలో రవాణా శాఖ ఆద్వర్యంలో రూపొం ది ంచిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 గోడ ప్ర తికలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 01.1.2025 నుండి 31.1.2025 వరకు నెల రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ మాసోత్సవం నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి, ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాటమని ఆయన స్పష్టం చేశారు.ఈ భద్రాతా వారోత్సవాలల్లో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచడం, పాఠశాలలు, కళాశాలల్లో చిత్రలేఖన, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

రోడ్డు భద్రతా శిక్షణలో భాగంగా వాహన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు నిర్వహించడం సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాలకు రవాణా పై ప్రచార యాత్రలు చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములుగా మారాలని కలెక్టర్ సూచించారు. ప్రతి వ్యక్తి రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా సమాజానికి మేలు చేసిన వాళ్ళం అవుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి డి. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, డి పి ఆర్ ఓ ఎం.డి. రఫిక్, ఎం వి ఐ వినోద్ రెడ్డి, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్ పాల్గొన్నారు.

# తిరుపతిలో తొక్కిసలాట..!


# ఆరుగురు భక్తుల మృతి..!



**తిరుమల :**కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల వేంకటేశ్వరస్వామి క్షేత్రమైన తిరుమలలో ఈ నెల 10 నుంచి వైకుంఠ ఏకాదశి వేడుకలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా వైకుంఠ ద్వారం నుంచి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించ నున్నారు. అయితే, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే అనుమతించనున్నారు. టోకెన్లు లేని భక్తులకు దర్శనాలు కల్పించడం సాధ్యం కాదని తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది. వైకుంఠ ద్వార దర్శనాల కోసం ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. ఆయా కౌంటర్లలోనే టోకెన్లు జారీ చేస్తామని తెలిపింది. ఈ క్రమంలోనే తిరుపతిలో బుధవారం రాత్రి టోకెన్ల కోసం భక్తుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద తోపులాట జరిగింది. శ్రీనివాసం వద్ద తోపులాటలో తమిళనాడులోని సేలంకు చెందిన భక్తురాలు ప్రాణాలు కోల్పోయింది. మరో నలుగురు అస్వస్థతకు గురయ్యారు.%దాంతో వారిని స్థానికంగా ఉన్న ఉయా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బైరాగిపట్టెడ రామానాయుడు స్కూల్ వద్ద జరిగిన తోపులాటలో నలుగురు అస్వస్థతకు గురయ్యారు. సత్యనారాయణపురంలోని టోకెన్ల జారీ కేంద్రం వద్ద సైతం తోపులాట చోటు చేసుకుంది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈ నెల 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు టీడీపీ కల్పించనున్నది. కల్పించనున్నది. ఈ నెల 9న తిరుపతిలోని ఎనిమిది కేంద్రాల్లోని కౌంటర్లలో ఈ నెల 10, 11, 12 తేదీలకు సంబంధించిన టోకెన్లు జారీ చేస్తామని ప్రకటించింది.

ఉదయం 5 గంటల నుంచి టికెట్లు జారీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో సాయంత్రం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు టోకెన్ల కోసం తరలివచ్చారు. దాంతో భక్తులు రోడ్లపై గుమిగూడకుండా పార్కులో సిబ్బంది వారిని ఉంచారు. భక్తులను పద్మావతి పార్క్ నుంచి క్యూలైన్లలోకి వదిలే సమయంలో తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో తమిళనాడులోని సేలానికి చెందిన మహిళా భక్తురాలు మృతి చెందింది. ఆమెతో పాటు మరో ముగ్గురు భక్తులు మృతి చెందినట్లు సమాచారం పలువురు అస్వస్థతకు గురవగా వారిని ఆసుపత్రికి తరలించారు. తిరుపతిలో టోకెన్ల జారీ కేంద్రాల్లో పెద్ద సంఖ్యలో పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బందిని మోహరించినట్లు టీటీడీ చైర్మన్ ప్రకటించినా.. తొక్కిసలాట చోటు చేసుకోవడం గమనార్హం.

# హెచ్ఎంపీ వైరస్ కంటే.. ఆ ఐదు వైరస్‌ల వ్యాప్తే ఎక్కువ..!




**న్యూఢిల్లీ :**చైనాలో భయాందోళనలకు గురి చేస్తున్న హ్యూమన్ మెటాప్‌న్యూమో వైరస్ భారత్‌లో చాలా బలహీనంగా ఉన్నది. గత మూడునెలలుగా పలు రాష్ట్రాల్లో ఐదు రకాల వైరస్‌లు హెచ్‌పీఎంవీ వైరస్ కంటే ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ నివేదికలో ఈ సమాచారం వెలుగులోకి వచ్చింది. నివేదిక ప్రకారం.. ప్రతి సంవత్సరం తరహాలోనే ఈ సారి కూడా భారత్‌లో హెచ్1ఎన్1 అంటే.. స్వైన్‌ఫ్లూ, హెచ్3ఎన్2, విక్టోరియా, కరోనా, ఆర్ఎస్ వైరస్ కేసులు ఎక్కువగానే కనిపిస్తున్నాయి. ఈ అంటువ్యాధులన్నింటి లక్షణాలు ఒకే విధంగా ఉంటాయి. దాని కారణంగా ఆసుపత్రులకు చేరే జలుబు, దగ్గు ఉన్న రోగుల్లో ఈ వైరస్‌లను గుర్తిస్తున్నారు.ఈ ఐదు వైరస్‌లతో పోలిస్తే హెచ్‌ఎంపీ చాలా పరిమితి స్థాయిలో ఉంది. భారతదేశంలో వివిధ రకాల వైరస్‌లు, వాటి వ్యాప్తిని పర్యవేక్షించేందుకు ఐసీఎంఆర్-ఎస్ఏఆర్ఐ నిఘా నెట్‌వర్క్‌ని ఏర్పాటు చేసిందని ఓ అధికారి తెలిపారు. ఈ నెట్‌వర్క్ దేశంలోని దాదాపు అన్ని పెద్ద ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేటు ఆసుపత్రులతో పాటు ల్యాబ్స్ ఉన్నాయి. ఇక్కడికి వచ్చే రోగుల నమూనాలను, వారి నివేదికల ఆధారంగా ప్రతినెలా సమీక్షించి నివేదికను రూపొందిస్తుంటారు. కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ డాక్టర్ అతుల్ గోయల్ అధ్యక్షతన జరిగిన వర్చువల్ సమావేశంలో ఈ నివేదికను షేర్ చేస్తూ..హెచ్‌పీఎం దేశంలో ఎక్కడా అసాధారణంగా పెరిగే సూచనలు కనిపించడం లేదని తెలిపారు. నివేదికను ఉటంకిస్తూ.. 2024 చివరి వారంలో విక్టోరియా వైరస్ 26శాతం నమూనాల్లో గుర్తించారు. 14శాతం నమూనాల్లో ఆర్ఎస్‌వీ పాజిటి వ్‌గా తేలింది. ఆరుశాతం శాంపిల్స్‌లో హెచ్3ఎన్2 వైరస్, 12 శాతంలో హెచ్1ఎన్1 వైరస్ ఉన్నట్లు నిర్ధారించారు. విక్టోరియా వైరస్ అనేది ఇన్‌ఫ్లుయెంజా బీ వైరస్ వంశానికి చెందింది. అయితే, ఆర్ఎస్‌వీ అనేది హెచ్‌ఎంపీ వైరల్ వంశానికి చెందిందే. ఈ రెండు వైరస్‌లు ఒకే కుటుంబానికి చెందినవి కాగా.. రెండు కాలానుగుణంగా వ్యాప్తి చెందుతాయి. శీతాకాలం ప్రారంభంలో ఆర్ఎస్‌వీ కేసులు పెరుగుతాయి.

# ట్యూషన్‌కు వచ్చే బాలికతో పారిపోయిన టీచర్.. నెలన్నర తర్వాత అరెస్ట్



**బెంగళూరు:** ట్యూషన్ కోసం వచ్చే మైనర్ బాలికతో టీచర్ సన్నిహితం పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో ఆమెతో కలిసి పారిపోయాడు. అయితే పెళ్లై, పిల్లున్న ఆ టీచర్‌ను నెలన్నర తర్వాత పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి చెరలో ఉన్న బాలికను రక్షించి ఆమె కుటుంబానికి అప్పగించారు. కర్ణాటకలోని మాండ్యాలో ఈ సంఘటన జరిగింది. ఒక బాలిక ప్రతి రోజూ ట్యూషన్‌కు వెళ్తున్నది. అయితే పెళ్లై, రెండేళ్ల చిన్నారి ఉన్న 25 ఏళ్ల ట్యూషన్ టీచర్ ఆమెతో చనువు పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో నవంబర్ 23న ఆ బాలికతో కలిసి అతడు పారిపోయాడు.కాగా, బాలిక అదృశ్యంపై ఆమె తల్లిదండ్రులు జేపీ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు వారి కోసం వెతికారు. జనవరి 5న మాండ్యా జిల్లాలోని మలవల్లి రక్షించారు.

# చీఫ్ సెలక్టర్ కు కొత్త కార్యదర్శి అల్టిమేటం..టీమ్ ఇండియా ప్రక్షాళన



అసోంకు చెందిన దేవజిత్.. సౌరభ్ గంగూలీ సారథ్యంలో ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడాడు. బీసీసీఐ కార్యదర్శిగా రానున్న ఆయన చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ కు స్పష్టమైన సందేశం ఇచ్చారట.భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ)లో అధ్యక్షుడు ఉన్నప్పటికీ కార్యదర్శిదే హవా. ఆయన ఏం చెబితే అదే చెల్లుతుంది. మొన్నటి వరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కుమారుడు జై షా బీసీసీఐ కార్యదర్శిగా ఉన్నారు. టీమ్ ఇండియా వ్యవహారాలను ఆయన నిశితంగా గమనించేవారు. జై షా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అధ్యక్షుడు కావడంతో బీసీసీఐ కార్యదర్శి పదవి ఖాళీ అయింది. ఈ బాధ్యతల్లోకి వచ్చాడు దేవజిత్ సైకియా.అసోంకు చెందిన దేవజిత్.. సౌరభ్ గంగూలీ సారథ్యంలో ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడాడు. బీసీసీఐ కార్యదర్శిగా రానున్న ఆయన చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ కు స్పష్టమైన సందేశం ఇచ్చారట.న్యూజిలాండ్ తో సొంతగడ్డపై మూడు, బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో మూడు (మొత్తం 5) టెస్టులు ఓడిన టీమ్ ఇండియాలో ప్రక్షాళనకు ప్రణాళికలు వేయాలని దేవజిత్ సూచించారని సమాచారం. ఇది కూడా సీనియర్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లితోనే మొదలుపెట్టాలని సైకియా తెలిపినట్లు చెబుతున్నారు.జట్టు ప్రక్షాళనపై దేవజిత్.. సెలక్షన్ కమిటీకి గట్టి సందేశమే చేరవేశారట. ముఖ్యంగా అగార్కర్ కు ఆటగాళ్ల విషయంలో ఊగిసలాట వద్దని తేల్చిచెప్పారట. 12న సమావేశం.. ఏం తేల్చుతారో?బీసీసీఐ వచ్చే ఆదివారం (12వ తేదీన) ప్రత్యేకంగా సమావేశం కానుంది. ప్రస్తుత పరిస్థితిపై చర్చించడమే ఎజెండాగా పెట్టుకుంది. జట్టు భవిష్యత్తుపై కీలక నిర్ణయాలు ఉంటాయని తెలుస్తోంది. అనుకోని కారణాలతో ప్రస్తుతం బీసీసీఐ బలహీనంగా కనిపిస్తోందని.. బలమైన సందేశం పంపాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే చాలా చెడు సందేశం వెళ్లిందని, దేశంలో క్రికెట్ ను బీసీసీఐ ముందుకు నడపాల్సిన అవసరం ఉందని ఓ అధికారి పేర్కొన్నారు. కొత్త జట్టు తయారీ నేపథ్యంలో.. చీఫ్ సెలక్టర్ అగార్కర్ ను పిలిచి కఠిన సందేశం ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలిపారు.కొత్త కెప్టెన్ ఖాయమేనా?టీమ్ ఇండియా టెస్టు కెప్టెన్ గా ఉన్న రోహిత్ తాజా పర్యటనలో ఐదో టెస్టు ఆడలేదు. ఆ మ్యాచ్ సందర్భంగా అతడు తనకు రిటైర్మెంట్ ఆలోచన లేదని తెలిపాడు. కానీ, బీసీసీఐ మాత్రం కెప్టెన్ వెదుకులాటలో ఉందట. ఈ మేరకు సైకియా కఠిన నిర్ణయాలకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. చాంపియన్స్ ట్రోఫీ ప్రాబబుల్స్ జాబితాను ఆదివారం వరకు ఇవ్వాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రోహిత్ భవితవ్యం వచ్చే ఆదివారంతో తేలనుంది.

# సెలెక్టర్లను కన్ఫ్యూజ్ చేస్తున్న నితీష్ రెడ్డి.. భలే ట్విస్ట్ ఇచ్చాడు

ఆస్ట్రేలియా సిరీస్ టీమిండియాకు పీడకలగా మారింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి దిగ్గజ ఆటగాళ్లు బీజీటీలో పూర్ పెర్ఫార్మెన్స్‌తో తీవ్ర విమర్శల పాలయ్యారు. హిట్‌మ్యాన్ అయితే సిరీస్ లాస్ట్ టెస్ట్‌లో బెంచ్ మీద కూర్చున్నాడు. అయితే ఆ టూర్‌లో భారత్‌కు కొన్ని సానుకూలాంశాలు కూడా ఉన్నాయి. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి వంటి ఆణిముత్యం భారత క్రికెట్‌కు లభించాడు.ఆస్ట్రేలియా సిరీస్ టీమిండియాకు పీడకలగా మారింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి దిగ్గజ ఆటగాళ్లు బీజీటీలో పూర్ పెర్ఫార్మెన్స్‌తో తీవ్ర విమర్శల పాలయ్యారు. హిట్‌మ్యాన్ అయితే సిరీస్ లాస్ట్ టెస్ట్‌లో బెంచ్ మీద కూర్చున్నాడు. అయితే ఆ టూర్‌లో భారత్‌కు కొన్ని సానుకూలాంశాలు కూడా ఉన్నాయి. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి వంటి ఆణిముత్యం భారత క్రికెట్‌కు దొరికింది కంగారూ సిరీస్‌తోనే. ఆ సిరీస్‌లో 298 పరుగులతో రాణించాడు నితీష్. అందులో ఒక సెంచరీ కూడా ఉంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ నుంచి అత్యధిక పరుగులు చేసింది తెలుగోడే కావడం గమనార్హం. బంతితోనూ 5 వికెట్లు తీసి మెరిశాడు. అవసరమైన సమయంలో బ్రేక్‌త్రూలు తీస్తూ తనలో నిఖార్సయిన పేస్ ఆల్‌రౌండర్ దాగి ఉన్నాడని నిరూపించాడు. అయితే



భవిష్యత్తుపై భరోసా కల్పిస్తున్న నితీష్ రెడ్డి.. సెలెక్టర్లను మాత్రం కన్ఫ్యూజన్‌లోకి నెట్టేశాడు. అసలేం జరిగింది అనేది ఇప్పుడు చూద్దాం..వాళ్ల కంటే నితీష్ బెటర్!టెస్టుల్లోనే కాదు.. వన్డేలు, టీ20 స్క్వాడ్స్‌లోనూ తనకు చోటు ఇవ్వక తప్పదని పెర్ఫార్మెన్స్‌తో చెప్పకనే చెప్పాడు నితీష్ రెడ్డి. అయితే వైట్‌బాల్ క్రికెట్‌లో ఆల్రెడీ హార్దిక్ పాండ్యా రూపంలో సాలిడ్ పేస్ ఆల్‌రౌండర్ ఉన్నాడు. అతడ్ని కాదని నితీష్‌ను తీసుకోలేరు. కానీ గాయాలతో సావాసం చేసే హార్దిక్‌కు బ్యాకప్ ఉండాలి. కాబట్టి నితీష్‌ను ఎంపిక చేయొచ్చు. అయితే గత కొన్నేళ్లలో టీమిండియా ఎక్కువగా స్పిన్ ఆల్‌రౌండర్లతోనే ట్రావెల్ అవడం చూస్తున్నాం. ఇప్పుడు కూడా జట్టులో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ లాంటి క్వాలిటీ స్పిన్ ఆల్‌రౌండర్లు అందుబాటులో ఉన్నారు. అయితే వీళ్లు ఆసీస్ టూర్‌లో అంతంత మాత్రంగానే ఆడారు.బిగ్ చాలెంజ్!బీజీటీ సిరీస్‌లో బ్యాట్‌తో 135 పరుగులు చేసిన జడేజా.. బంతితో 4 వికెట్లు మాత్రమే తీశాడు. ఇక, సుందర్ 6 ఇన్నింగ్స్‌ల్లో 114 పరుగులు చేసి.. 3 వికెట్లు పడగొట్టాడు. వీళ్లిద్దరితో పోలిస్తే నితీష్ రెడ్డి పరుగులు, వికెట్ల పరంగా చాలా ఎత్తులో ఉన్నాడు. కాబట్టి రెడ్ బాల్ స్క్వాడ్స్‌తో పాటు వన్డే, టీ20 జట్లలోనూ అతడ్నే ఆడించాలనే డిమాండ్లు వస్తున్నాయి. వచ్చే నెలలో జరిగే చాంపియన్స్ ట్రోఫీలోనూ తెలుగోడ్ని సెలెక్ట్ చేయాలనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే భారత మ్యాచులకు ఆతిథ్యం ఇస్తున్న దుబాయ్ పిచ్‌లు ఎక్కువగా స్పిన్‌కు మద్దతుగా ఉంటాయి. అందునా టీమిండియా వన్డే జట్టు రాడార్‌లో నితీష్ లేడు. ఈ నేపథ్యంలో సుందర్, జడేజాను కాదని.. నితీష్‌ను తీసుకోవడం సెలెక్టర్లకు కత్తి మీద సామే. అయితే కెరీర్ ఆరంభమే కాబట్టి అతడి విషయంలో తొందరపడకుండా మరింత బెటర్ ఆల్‌రౌండర్ అయ్యాక త్రీ ఫార్మాట్ ప్లేయర్‌గా చేసే అవకాశం కూడా ఉంటుంది.

# అడ్డంగా బుక్కైన పాకిస్థాన్.. ఉన్న కాస్త పరువూ పోయింది



50 ఓవర్ల ఫార్మాట్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా చెప్పుకునే చాంపియన్స్ ట్రోఫీకి టైమ్ దగ్గర పడుతోంది. వచ్చే నెలలో మెగా టోర్నీకి తెరలేవనుంది. ఈ టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. భారత్ ఆడే మ్యాచులను మినహాయించి మొత్తం టోర్నీకి పాక్ హోస్ట్‌గా ఉంది. మెగా టోర్నీకి సమయం దగ్గర పడుతుండటంతో ఏర్పాట్లను పరిశీలించింది ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్. అయితే స్టేడియాలను సిద్ధం చేయడంలో పాక్ విఫలమైంది. చాంపియన్స్ ట్రోఫీ మ్యాచులకు వేదికలుగా ఉన్న స్టేడియాల్లో నిర్మాణ పనులు ఇంకా జరుగుతూనే ఉన్నాయని తెలుస్తోంది. దీంతో పాక్ బోర్డుపై ఐసీసీ సీరియస్ అయిందని సమాచారం.ఎక్కడి పనులు అక్కడే..చాంపియన్స్ ట్రోఫీ కోసం కరాచీలోని నేషనల్ స్టేడియం, లాహోర్‌లోని గడాఫీ స్టేడియంతో పాటు రావల్పిండి స్టేడియాన్ని ఎంపిక చేశారు. ప్రతిష్టాత్మక టోర్నమెంట్ నిర్వహణ అవకాశం రావడంతో ఎగిరి గంతేసిన పాక్ బోర్డు.. ఐసీసీ నుంచి వచ్చిన ఫండ్స్‌తో ఈ మూడు స్టేడియాల పునర్నిర్మాణానికి పూనుకుంది. కానీ ఇన్ని నెలలు కావొస్తున్నా ఎక్కడి పనులు అక్కడే ఉండటం, మెగా టోర్నీకి మరో నెల రోజుల సమయమే మిగిలి ఉండటంతో వర్క్ అప్‌డేట్ తెలుసుకున్నారట ఐసీసీ పెద్దలు. అయితే పనులు పెండింగ్ ఉన్నాయని తెలిసి షాక్ అయ్యారట. డిసెంబర్ 31 నాటికే పనులు పూర్తవ్వాల్సి ఉన్నా.. ఇంకా పెండింగ్ వర్క్ చాలా ఉందని సమాచారం.ఐసీసీ అల్టిమేటం!'మూడు స్టేడియాల్లోని పనులు ఎక్కడికక్కడే ఉన్నాయి. ఇంకా చాలా వర్క్ జరగాల్సి ఉంది. రెనోవేషన్‌కు సంబంధించిన మేజర్ వర్క్ ఇంకా కొనసాగుతోంది. సీట్లు, ఫ్లడ్‌లైట్స్, ఇతర ఫెసిలిటీస్‌కు సంబంధించిన పనులు కూడా నత్తనడకన సాగుతున్నాయి. ఔట్‌ఫీల్డ్ వర్క్ కూడా పూర్తవ్వలేదు' అని ఐసీసీ పెద్దలు అన్నారని సమాచారం. భారత్ తమ దేశానికి రావాల్సిందేనంటూ బిల్డప్ ఇచ్చిన పాక్.. టోర్నీకి స్టేడియాలను సిద్ధం కూడా చేయలేకపోవడంతో పరువు పోగొట్టుకుంది. దీంతో పీసీబీకి ఐసీసీ అల్టిమేటం ఇచ్చిందట. మరో రెండు వారాల్లో పనులు పూర్తవకపోతే చాంపియన్స్ ట్రోఫీని దుబాయ్‌కు తరలిస్తామని హెచ్చరించిందట. అదే జరిగితే పాక్‌కు దాని కంటే పెద్ద అవమానం లేదనే చెప్పాలి.

## వాటే క్యాచ్.. వీడు మనిషా.. పక్షా.. గాల్లోకి అమాంతం ఎగిరి



క్రికెట్‌లో ఎన్నో స్టన్నింగ్ క్యాచెస్ చూసుంటారు. కానీ ఇది మాత్రం వాటన్నింటికీ మించినదే చెప్పాలి. ఎప్పుడు పరుగు అందుకున్నాడు, ఎప్పుడు ఎగిరాడు, బంతిని పట్టేశాడు అనేది తెలియకుండా క్షణకాలంలోనే మాయ చేసేశాడో ఫీల్డర్. పక్షిలా గాల్లోకి ఎగిరి అమాతం బంతిని పట్టేసి అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తాడు. ఇది శ్రీలంక-న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న రెండో వన్డేలోచోటుచేసుకుంది. లంక బ్యాటర్ ఎషాన్ మలింక ఆఫ్ సైడ్ కొట్టిన బంతిని అద్భుతంగా ఒడిసి పట్టుకున్నాడు కివీస్ ప్లేయర్ నాథన్ స్మిత్.నీళ్లు తాగినంత ఈజీగా.. ఎషాన్ కొట్టిన బంతి బౌండరీ దిశగా వెళ్తుండటంతో డీప్‌లో ఉన్న నాథన్ స్మిత్ పరిగెత్తుకుంటూ వచ్చాడు. బంతి గాల్లో ఉండటంతో దాని వైపు చూస్తూనే చాలా దూరం నుంచి రన్నింగ్ చేస్తూ వచ్చాడు. బాల్ బౌండరీ లైన్‌ను సమీపిస్తుండటంతో స్పీడ్ పెంచిన స్మిత్.. మెరుపు వేగంతో దాని వద్దకు చేరుకున్నాడు. అయితే బంతి మరింత స్పీడ్‌గా కింద పడుతుండటంతో ఒకేసారి జంప్ చేశాడు. ఆ సమయంలో అతడి బాడీ మొత్తం గాల్లోనే ఉంది. రెండు చేతులతో బాల్‌ను ఒడిసిపట్టి తన జట్టు సభ్యుల్ని సంతోషంలో ముంచెత్తాడు స్మిత్. ఈ క్యాచ్ చూసి బ్యాటర్‌తో పాటు ఆడియెన్స్ అంతా షాక్ అయ్యారు. వాటే క్యాచ్ అంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. కాగా, ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ 37 ఓవర్లలో 9 వికెట్లకు 255 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేజింగ్‌కు దిగిన లంక 142 పరుగులకే కుప్పకూలింది.

## లాంగ్ బ్రేక్ తీసుకుంటున్న టీమిండియా స్టార్.. అప్పటిదాకా నో క్రికెట్

టీమిండియా సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ వరుస సిరీస్‌లతో బిజీ అయిపోయాడు. వెంటవెంటనే బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌ల్లో ఆడి అలసిపోయాడు. మిగతా సీనియర్లతో పోలిస్తే అతడు ఫర్వాలేదనిపించాడు. ముఖ్యంగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ప్రథమార్ధంలో సూపర్బ్ నాక్స్‌తో ఆకట్టుకున్నాడు. పెర్త్ టెస్ట్ విక్టరీతో పాటు రెండో మ్యాచ్ డ్రాగా ముగియడంలో కీలక పాత్ర పోషించాడు. కానీ ఆ తర్వాత గాడి తప్పాడు. మంచి స్టార్ట్స్ దొరికినా వాటిని భారీ స్కోర్లుగా మలచడంలో విఫలమయ్యాడు. అతడి ఫెయిల్యూర్ జట్టుపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో విమర్శల పాలవుతున్నాడు రాహుల్. ఈ తరుణంలో అతడు కీలక నిర్ణయం తీసుకున్నాడు.నో క్రికెట్!క్రికెట్ నుంచి లాంగ్ బ్రేక్ తీసుకోవాలని కేఎల్ రాహుల్ డిసైడ్ అయ్యాడు. వచ్చే కొన్ని వారాల పాటు ఆటకు దూరంగా ఉండాలని ఫిక్స్ అయ్యాడు. టీమిండియా మ్యాచులు లేని సమయంలో ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్ ఆడాలని భారత క్రికెట్ బోర్డు కొత్త రూల్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఆసీస్ సిరీస్ ముగిశాక ఆటగాళ్లంతా తమ స్టేట్ టీమ్స్‌కు వెళ్లిపోతున్నారు. ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీ నడుస్తుండటంతో అందులో ఆడుతున్నారు. రాహుల్ సొంత జట్టు కర్ణాటక ఈ టోర్నమెంట్‌లో క్వార్టర్ ఫైనల్‌కు



చేరుకుంది. దీంతో అతడు ఆడటం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ కేఎల్ ట్విస్ట్ ఇచ్చాడు.బ్యాట్ పట్టేది అప్పుడే..!బిజీ షెడ్యూల్‌తో అలసిపోవడంతో విజయ్ హజారే ట్రోఫీతో పాటు రంజీ ట్రోఫీకి కూడా కేఎల్ రాహుల్ దూరం కానున్నాడని తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో మాత్రం ఆడనున్నాడట. ఇంగ్లీష్ టీమ్‌తో టీ20లతో పాటు వన్డేలు కూడా ఆడనుంది టీమిండియా. అయితే రాహుల్‌ను పొట్టి ఫార్మాట్ కోసం బీసీసీఐ పరిగణించడం లేదు. కాబట్టి వన్డే సిరీస్‌కు అతడ్ని ఎంపిక చేయొచ్చు. చాంపియన్స్ ట్రోఫీకి ముందు మంచి ప్రాక్టీస్ కావాలి కాబట్టి ఇంగ్లండ్‌తో సిరీస్‌లో రాహుల్ ఆడటం ఖాయం. ఫిబ్రవరి 6వ తేదీన ఆ టీమ్‌తో తొలి వన్డేలో తలపడనుంది భారత్. అంటే రాబోయే నెల రోజుల పాటు రాహుల్ ఆటకు దూరంగా ఉండనున్నాడు. ఒకవేళ రంజీల్లో ఆడాల్సిందిగా బీసీసీఐ ఆదేశిస్తే మాత్రం అతడు బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. ఏం జరుగుతుందో చూడాలి.

## ఆ స్టార్లను సౌతాఫ్రికా పంపండి.. బీసీసీఐకి డివిలియర్స్ రిక్వెస్ట్..



సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్‌కు వరల్డ్ క్రికెట్‌లో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ తెలిసిందే. ముఖ్యంగా భారత్‌లో అతడికి మస్తు క్రేజ్ ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడుతూ అతడు పాపులారిటీ తెచ్చుకున్నాడు. ఇంటర్నేషనల్ క్రికెట్‌లోనూ ఎన్నో స్టన్నింగ్ నాక్స్‌తో క్రికెల్ లవర్స్ మనుసులు దోచుకున్నాడు. చాలా పొదుపుగా మాట్లాడే ఏబీడీ.. అందరు ఆటగాళ్లు, జట్లతో మంచి రిలేషన్స్ మెయింటెయిన్ చేస్తాడు. టీమిండియా స్టార్లతోనూ అతడికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. విరాట్ కోహ్లీ సహా మిగతా ప్లేయర్ల గేమ్‌ను ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ సలహాలు, సూచనలు ఇస్తుంటాడు. అలాంటోడు భారత క్రికెట్ బోర్డుకు ఓ స్పెషల్ రిక్వెస్ట్ పెట్టాడు. ఏబీడీ ఏం కోరాడు? అనేది ఇప్పుడు చూద్దాం..పర్మిషన్ ఇవ్వండి!రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సహా భారత జట్టులోని స్టార్ ఆటగాళ్లను సౌతాఫ్రికా పంపించాలని బీసీసీఐని రిక్వెస్ట్ చేశాడు డివిలియర్స్. అక్కడి సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో టీమిండియా ప్లేయర్లు ఆడేందుకు భారత బోర్డు అనుమతించాలని కోరాడు. భారత్ నుంచి మాజీ వికెట్ కీపర్ దినేష్ కార్తీక్ ఒక్కడే లీగ్‌లో ఆడుతున్నాడని.. మిగతా వారికీ పర్మిషన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశాడు. ఎస్ఏ20లోకి డీకే రావడం అద్భుతమని.. ఇది ఆ టోర్నమెంట్‌కు గొప్ప విషయమన్నాడు. అయితే ఇక్కడితోనే ఆగకూడదని.. భవిష్యత్తులో మరింత మంది భారత ఆటగాళ్లు ఈ లీగ్‌లో ఆడాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు.అంతా బీసీసీఐ చేతుల్లోనే..'సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో మరింత మంది భారత ఆటగాళ్లు ఆడాలని కోరుకుంటున్నా. ఈసారి దినేష్ కార్తీక్ టోర్నీలోకి అడుగుపెట్టడం శుభపరిణామం. ఇది అద్భుతం. టోర్నీకి ఇది ఎంతగానో మంచి చేస్తుంది. ఫ్యూచర్‌లో మరింత మంది ఇండియన్ ప్లేయర్లు ఈ టోర్నీలో ఆడతారని ఆశిస్తున్నా. బీసీసీఐ అనుమతులు ఇస్తుందని భావిస్తున్నా. భాం`త్‌తో పాటు ఇతర బడా దేశాల నుంచి కూడా ఆటగాళ్లు వచ్చినప్పుడు చెప్పుకొచ్చాడు.

# రోహిత్-కోహ్లీకి బీసీసీఐ వార్నింగ్.. లాస్ట్ చాన్స్ అంటూ

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి ఇప్పుడు బ్యాడ్ టైమ్ నడుస్తోంది. ఆర్నెల్ల కింద టీ20 వరల్డ్ కప్ గెలవగానే వీళ్లను అందరూ ఆకాశానికెత్తేశారు. లెజెండ్స్ అంటూ ప్రశంసించారు. పొట్టి ఫార్మాట్‌కు గుడ్‌బై చెబితే డెసిషన్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పుడు మెచ్చుకున్న వాళ్లే ఇప్పుడు ఇతర ఫార్మాట్ల నుంచి తప్పుకోమంటూ ప్రెజర్ పెడుతున్నారు.టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి ఇప్పుడు బ్యాడ్ టైమ్ నడుస్తోంది. ఆర్నెల్ల కింద టీ20 వరల్డ్ కప్ గెలవగానే వీళ్లను అందరూ ఆకాశానికెత్తేశారు. లెజెండ్స్ అంటూ ప్రశంసించారు. పొట్టి ఫార్మాట్‌కు గుడ్‌బై చెబితే డెసిషన్ వెనక్కి



తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పుడు మెచ్చుకున్న వాళ్లే ఇప్పుడు ఇతర ఫార్మాట్ల నుంచి తప్పుకోమంటూ ప్రెజర్ పెడుతున్నారు. టీమ్ వరుస వైఫల్యాలకు తోడు ఇద్దరూ బ్యాటింగ్‌లో దారుణంగా ఫెయిల్ అవుతుండటంతో రిటైర్ అవ్వాల్సిందేనని పట్టుబడుతున్నారు. దీంతో మరికొన్ని నెలల్లో భారత క్రికెట్‌లో అనూహ్య మార్పులు చోటుచేసు కోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో రోహిత్-కోహ్లీకి భారత క్రికెట్ బోర్డు వార్నింగ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది.జట్టే ము ఖ్యం!న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌లో ఫెయిలైన రోహిత్-కోహ్లీకి బీసీసీఐ గట్టిగా హెచ్చరికలు పంపిందని తెలుస్తోంది. ఎంత పెద్ద ఆటగా ళ్లైనా టీమ్ తర్వాతేనని.. జట్టు అవసరాలు, గెలుపే ముఖ్యమని బోర్డు పెద్దలు స్పష్టం చేశారట. తోపు ప్లేయర్లు అయినా జట్టు తర్వాతేనని క్లారిటీ ఇచ్చారట. వచ్చే నెలలో జరగబోయే చాంపియన్స్ ట్రోఫీనే చివరి అవకాశమని.. అందులో గానీ సరిగ్గా పెర్ఫార్మ్ చేయకపోయినా, రిజల్ట్ తారుమారైనా కఠిన చర్యలు ఉంటాయని గట్టిగా హెచ్చరించారట. సెలెక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్ కూడా రోకో జోడీపై సీరియస్ అయ్యాడని సమాచారం.ఫుల్ డిస్కషన్స్!ఆస్ట్రేలియా టూర్‌లో రోహిత్-కోహ్లీ ఫెయిల్ అయ్యారు. సరిగ్గా ఆడట్లేదు, టీమ్ కూడా వరుస వైఫల్యాల్లో ఉండటంతో హిట్‌మ్యాన్‌ను ఆఖరి టెస్ట్‌లో జట్టు నుంచి తొలగించారు. దీంతో అతడికి సపోర్ట్‌గా విద్యాబాలన్, ఫర్హాన్ అక్తర్ లాంటి పలువురు బాలీవుడ్ సెలెబ్రిటీలు సోషల్ మీడియాలో పోస్టులు చేయడం, పీఆర్ క్యాంపెయినింగ్ లాంటివి జోరుగా తెలిసింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆ సన్నివేశాలు తొలగించండి.. కోర్టును ఆశ్రయించిన నటి రమ్య

అభిమన్యు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది కన్నడ భామ రమ్య ఈ మాజీ మైసూరు ఎంపీ తాజాగా కోర్టును ఆశ్రయించింది. 2023లో రిలీజైన కన్నడ కామెడీ డ్రామా రమ్య కామియో రోల్‌లో మెరిసింది. అయితే తన అనుమతి లేకుండా ఈ సినిమాలో ఉపయోగించిన సీన్లను తొలగించాలని నిర్మాతలను కోరుతూ బెంగళూరులోని కమర్షియల్ కోర్టు కాంప్లెక్స్‌ను ఆశ్రయించింది.
ట్రైలర్‌తోపాటు సినిమాలోని పుటేజీలో కొన్ని సన్నివేశాలను తన ప్రమేయం లేకుండా



వాడారని రమ్య ఫిర్యాదులో పేర్కొన్నది. నిర్మాతలు అనుమతి లేకుండా వాడిన తన వీడియోలను తొలగించడమే కాకుండా.. తనకు కోటి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ విషయమై నిర్మాతలకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన తన సీన్లు తొలగించడం, ఎలాంటి యాక్షన్ తీసుకోవడం కానీ చేయలేదని రమ్య ఆరోపించింది. సినిమాలోని తన సన్నివేశాలను తొలగిస్తే కేసును వెనక్కి తీసుకుంటానని కూడా రమ్య చెప్పినట్టు ఇండస్ట్రీ సర్కిల్ టాక్.

## శర్వానంద్ కోసం నందమూరి, కొణిదెల హీరోలు.. ఎందుకో తెలుసా.!

హిట్టు ఫ్లాప్‌లు సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు టాలీవుడ్ నటుడు శర్వానంద్. గతేడాది మనమే అంటూ వచ్చి విజయాన్ని అందుకున్నాడు. అయితే ఈ నటుడు ప్రధాన పాత్రలో వస్తున్న తాజా ప్రాజెక్ట్ శర్వా 37. 'సామజవరగమన' దర్శకుడు రామ్ అబ్బరాజు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. వారిలో ఒకరు సంయుక్త కాగా%ా% మరొకరు యంగ్ బ్యూటీ సాక్షి వైద్య. ఇప్పటికే ఈ సినిమా నుంచి శర్వానంద్ తో పాటు సాక్షి వైద్య ఫస్ట్ లుక్స్ రిలీజ్ అయ్యాయి. తాజాగా ఈ మూవీ నుంచి టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ని విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ టైటిల్ లాంచ్ కోసం నందమూరి హీరోతో పాటు కొణిదెల హీరో ముఖ్య అతిథులుగా రానున్నట్లు చిత్రబృందం తెలిపింది.

అయితే



వారేవరు అనేది తెలియాలంటే జనవరి 14 వరకు వెయిట్ చేయాల్సిందే. ఈ మూవీకి 'నారీ నారీ నడుమ మురారి' అనే టైటిల్ ఫిక్స్ అయినట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. గతంలో ఇదే పేరుతో బాలయ్య ఓ సినిమా చేశారు. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర ఈ సినిమాను నిర్మిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు.

# 'ఎమర్జెన్సీ' సినిమాకి ప్రియాంక గాంధీని ఆహ్వానించిన కంగనా రనౌత్.!

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో ఇందిరాగాంధీగా కంగనా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వలన వాయిదా పడింది. అయితే రీసెంట్‌గా సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను కూడా పంచుకుంది. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 10 రోజులే ఉండడంతో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది కంగనా. ఈ క్రమంలోనే 'ఎమర్జెన్సీ' సినిమాను చూడాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీని ఆహ్వానించినట్లు కంగనా తెలిపింది. పార్లమెంటులో ప్రియాంక గాంధీని కలిశాను. ఆమెని కలిసిన



అనంతరం నేను చెప్పిన మొదటి మాట.. ఆప్కో ఎమర్జెన్సీ దేఖ్నీ చాహియే (మీరు ఎమర్జెన్సీ సినిమాని చూడాలి). మీకు ఇది బాగా నచ్చుతుంది అంటూ ప్రియాంకాకు చెప్పాను. అయితే ఈ విషయంలో ప్రియాంక కూడా సున్నింతంగా స్పందిస్తూ.. అవును కావచ్చు అంటూ తెలిపినట్లు కంగనా చెప్పుకోచ్చింది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ప్రియాంకకు నాన్నమ్మ అవుతుందన్న విషయం తెలిసిందే. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో 1975 నుంచి 1977 వరకు 21 నెలల పాటు 'ఎమర్జెన్సీ' విధించిన విషయం తెలిసిందే. ఈ సమయంలో భారత ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోన్నారు. మీడియా ఎలా అణచివేయబడింది. వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాను జీ స్టూడియోస్, మణికర్ణిక ఫిలిమ్స్ బ్యానర్లు నిర్మిస్తున్నాయి. ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి, మిలింద్ నటిస్తున్నారు.

# రజినీకాంత్ కూలీ విడుదల వాయిదా పడనుందా.. ? ఇంతకీ కారణమేంటో మరి..!

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం కూలీసినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నాడని తెలిసిందే. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తలైవా నెక్ట్స్ షూటింగ్ షెడ్యూల్ కోసం థాయ్‌లాండ్‌కు కూడా పయనమయ్యాడు. కూలీ 70 శాతం షూటింగ్ పూర్తయిందని.. నెక్ట్స్ షెడ్యూల్ జనవరి 13 నుంచి జనవరి 28 వరకు కొనసాగుతుందని కూడా చెప్పాడు. కూలీ చిత్రాన్ని 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే కూలీ అనుకున్న సమయానికి రావడం లేదన్న వార్త ఒకటి తెరపైకి వచ్చింది.
ఈ మూవీని ఆగస్టు 14న విడుదల చేస్తున్నారంటూ ఓ అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇదే నిజమైతే ఇంతకీ కారణమై ఉంటుందనేది తెలియాల్సి ఉంది. మరి దీనిపై మేకర్స్ ఏదైనా స్పష్టత ఇస్తారేమో చూడాలి.
మరోవైపు జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ వార్ 2 కూడా ఇదే రోజు విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు బీటౌన్ సర్కిల్ సమాచారం.
లోకేశ్ కనగరాజ్ టీం ఇటీవల రాజస్థాన్‌లోని జైపూర్ షూట్ షెడ్యూల్‌లో భాగంగా సంబార్ లేక్ ప్రాంతంలో అమీర్ ఖాన్, ఉపేంద్ర, తలైవా, రెబా మోనికా జాన్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించారిన తెలిసిందే. గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో సత్యరాజ్, మహేంద్రన్,



అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## పుష్ప సినిమా గురించి నేను ఆ ఉద్దేశ్యంతో అనలేదు: రాజేంద్ర ప్రసాద్



టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఇటీవల అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఓ సినిమా ప్రమోషన్ ఈవెంట్‌లో భాగంగా ఆయన మాట్లాడుతూ.. వాడెవడో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే దొంగ (పుష్ప సినిమాలో అల్లు అర్జున్ పాత్ర).. వాడు హీరో.. ప్రస్తుతం హీరోల్లో అర్థాలు మారిపోయాయి.. నాకున్న అదృష్టం ఏంటంటే 48 సంవత్సరాలుగా నేను సమాజంలో మన చుట్టూ ఉన్న ట్వంటి పాత్రలతో డిఫరెంట్ హీరో అనిపించుకున్నా.. అంటూ కామెంట్ చేశాడు. అయితే నటకిరీటి చేసిన వ్యాఖ్యలు ముదరడంతో తర్వాత క్లారిటీ ఇచ్చాడు. తాను అల్లు అర్జున్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయలేదని తెలిపాడు. అల్లు అర్జున్ నా కొడుకు లాంటి వాడు. అతడిని అలా అంటానా. అంటూ రాజేంద్రప్రసాద్ తెలిపాడు. దీంతో ఈ వివాదం సద్దుమణిగింది. ఇదిలావుంటే.. ఈ విషయంపై మరోసారి స్పందించాడు రాజేంద్రప్రసాద్. ఈ విషయంపై నేను ఇటీవల అల్లు అర్జున్‌ని కలిశాను. అయితే బన్నీ మాట్లాడుతూ.. మీరు ఆ మాటలు అనలేదని నాకు తెలుసు అన్నాడు. పిచ్చోడా నేనే అన్నాను అని చెప్పాను. దానికి బన్నీ మీరు అన్నది తెలుసు. కానీ మీరు వేరే ఉద్దేశ్యంతో అనలేదు అని తెలిపాడు. సరిగ్గా చెప్పావు.

## కేజీఎఫ్ కంపోజర్ రవి బస్రూర్ స్టూడియోలో నిఖిల్ స్వయంభు టీం.. ఏం ప్లాన్ చేస్తున్నారో తెలుసా..?



తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో ఇమేజ్ సంపాదించుకున్న యాక్టర్లలో ఒకడు టాలీవుడ్ యాక్టర్ నిఖిల్ సిద్దార్థ ఈ టాలెంటెడ్ యాక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తొలి పాన్ ఇండియా సినిమా స్వయంభు నిఖిల్ 20వస్తోన్న ఈ మూవీలో మలయాళ బ్యూటీ సంయుక్తామీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రానికి కేజీఎఫ్ ఫేం రవిబస్రూర్ మ్యూజిక్ , బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని తెలిసిందే. నిఖిల్ టీం తాజాగా రవి బస్రూర్ స్టూడియోకు వెళ్లింది. నిఖిల్‌తోపాటు పాపులర్ సినీ గీత రచయిత రామజోగయ్య శాస్త్రి కర్ణాటక బస్రూర్‌లోని స్టూడియోకు వెళ్లిన వారిలో ఉన్నారు. రవిబస్రూర్ టీం మ్యూజిక్ సిట్టింగ్స్ పనుల్లో నిమగ్నమైంది. నిఖిల్ సిద్దార్థ 2025లో స్వయంభు థియేటర్లలోకి రాబోతుంది. పవర్‌ఫుల్ ఎపిక్ మ్యూజిక్‌ను ఆస్వాదించడం కోసం మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి.. అంటూ షేర్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. స్వయంభు చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. స్వయంభులో నిఖిల్ యుద్ధ వీరుడిగా ఇదివరకెన్నడూ కనిపించని సర్‌ప్రైజింగ్ లుక్‌లో మెరువబోతున్నట్టు మేకర్స్ విడుదల చేసిన పోస్టర్లతో క్లారిటీ ఇచ్చేశారు. కార్తికేయ ఫ్రాంఛైజీతో ఉత్తరాదిన సూపర్ ఫేం సంపాదించిన నిఖిల్ టీంతో రవిబస్రూర్ కలిసి భారీగానే ఉన్నాయి.

# గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్ సినిమాలకు ఏపీ హైకోర్టు బిగ్ షాక్



ఈ ఏడాది సంక్రాంతికి టాలీవుడ్ నుంచి పెద్ద సినిమాలు రాబోతున్న విషయం తెలిసిందే. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన చిత్రం గేమ్ ఛేంజర్, నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్.. విక్టరీ వెంకటేశ్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రాలు పండుగ బరిలో నిలిచాయి. ఇందులో గేమ్ ఛేంజర్ మూవీ ఈనెల 10న ప్రేక్షకుల ముందుకు రానుండగా ఈనెల 12న డాకు మహారాజ్ విడుదల కానుంది. జనవరి 14న సంక్రాంతికి వస్తున్నాం వస్తుంది. ఈ సినిమాల విడుదల సందర్భంగా టికెట్ల ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతులు సైతం మంజూరు చేసింది. అయితే ఈ టికెట్ల పెంపునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు అయిన విషయం తెలిసిందే. టికెట్ల ధరలను పెంచడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861